Published from Kadapa PRGI NO:APTEL/25/A1220

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com



లోపలి పేజీలో

ఉల్లి,చీనీ రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు కల్పించాలి

కడప KADAPA
సంపుటి:01 | సంచిక:262 | శుక్రవారం | సెప్టెంబరు 05, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల: 3 రూ
Vol.No.01 | Issue No.262 | Friday | 05 September 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\-
published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana

# రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స



## యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం

**✧సీఎం చంద్రబాబు అధ్యక్షతన రాష్ట్ర మంత్రివర్గ సమావేశం ✧రాష్ట్రంలో పౌరులందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఆయుష్మాన్ భారత్-ఎన్టీఆర్ వైద్య సేవా పథకం కింద రాష్ట్రంలో పౌరులందరికీ ఆరోగ్య బీమా కల్పిస్తూ కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. ఏడాదిలో ఒక్కో కుటుంబానికి రూ. 25 లక్షల వరకూ ఉచిత చికిత్సలు అందేలా కొత్త విధానానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఆర్థిక స్థితిగతులతో సంబంధం లేకుండా అందరికీ హెల్త్ పాలసీ అమలు అయ్యేలా నిర్ణయించింది. ఈ విధానం ద్వారా రాష్ట్రంలోని 1.63 కోట్ల కుటుంబాలకు ఆరోగ్య బీమాను అందించేలా ప్రభుత్వ కార్యాచరణ రూపొందించనుంది.కేబినెట్ భేటీ అనంతరం వివరాలను మంత్రి కొలుసు పార్థసారథి మీడియాకు వివరించారు. 2493 నెట్‌వర్క్ ఆస్పత్రుల్లో ఉచితంగా వైద్య సేవలు పొందేలా ఎన్టీఆర్ వైద్య సేవ హైబ్రిడ్ విధానం అమలు చేయనున్నారు. మొత్తం 3257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అందించనుంది. కేవలం ఆరు గంటల్లోనే వైద్య చికిత్సలకు అనుమతులు ఇచ్చేలా ప్రీ ఆథరైజేషన్ మేనేజ్‌మెంట్‌ను రూపొందించారు. 2.5 లక్షల లోపు వైద్య చికిత్సల క్లెయిములు ఇన్సూరెన్సు కంపెనీల పరిధిలోకి వచ్చేలా కొత్త విధానానికి ఆమోదం తెలిపారు. 2.5 లక్షల నుంచి రూ.25 లక్షల వరకూ వ్యయాన్ని ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ భరించనుంది. 1.43 కోట్ల మంది పేద కుటుంబాలు, 20 లక్షల మంది ఇతర కుటుంబాలకూ వర్తించేలా ఎన్టీఆర్ వైద్య సేవ హైబ్రిడ్ విధానాన్ని రూపొందించారు.బీమా కంపెనీలు తొలుత ఆస్పత్రి ఖర్చులు చెల్లిస్తాయని, అనంతరం బీమాసంస్థలకు ప్రభుత్వం ఆ మొత్తాన్ని అందిస్తుందని పార్థసారథి వెల్లడించారు. మొత్తం 3,257 చికిత్సలను హైబ్రిడ్ విధానంలో ఉచితంగా అందిస్తామన్నారు. ఆర్‌ఎఫ్‌పీ విధానంలో రోగి చేరిన 6 గంటల్లో అప్రూవల్స్ ఇవ్వాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. రోగుల ఆస్పత్రి ఖర్చులను 15 రోజుల్లోగా చెల్లించాలని నిర్ణయించామని, ఎన్టీఆర్ వైద్యసేవ ట్రస్ట్ ఆధ్వర్యంలో కంట్రోల్ రూం ఏర్పాటు చేసి పర్యవేక్షిస్తామని చెప్పారు.

**పీపీపీ విధానంలో కొత్త వైద్య కళాశాలలు:** కొత్త వైద్య కళాశాలల విషయంలోను కేబినెట్ కీలక నిర్ణయం తీసుకుంది. పీపీపీ విధానంలో రాష్ట్రంలో 10 కొత్త వైద్య కళాశాలల ఏర్పాటుకు మంత్రివర్గం ఆమోదాన్ని తెలిపింది. రెండు దశల్లో ఆదోని, మదనపల్లె, మార్కాపురం, పులివెందుల, పెనుగొండ, పాలకొల్లు, అమలాపురం, నర్సీపట్నం, బాపట్ల, పార్వతీపురంలో పిపిపి పద్ధతిలో వైద్య కళాశాలలు ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు ఆర్‌ఎఫ్‌పీ జారీ చేసేందుకు రాష్ట్ర మంత్రివర్గం అనుమతి ఇచ్చింది. రెండో దశలో మిగిలిన ఆరు ప్రాంతాల్లోని వైద్య కళాశాలలను పీపీపీ కింద ఏర్పాటు చేసేందుకు ఫీజిబిలిటీ రిపోర్టు సిద్ధం చేయాలని నిర్ణయించారు.

శాసనసభలో ప్రవేశపెట్టే ముసాయిదా బిల్లులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రవాణా వాహనాలపై గ్రీన్‌టాక్స్ తగ్గించే ముసాయిదా బిల్లుకు కేబినెట్ ఆమోదం దక్కింది. ప్రైవేట్ వర్సిటీల ఏర్పాటుకు అడ్డంకిగా ఉన్న నిబంధనల సవరణతో పాటు ప్రకాశం బ్యారేజ్ ముందు ఇసుక తీసేందుకు డీసిల్టింగ్ అమలకు నిర్ణయించారు. పట్టణాల్లో 2 సెంట్లు, గ్రామాల్లో 3 సెంట్ల ఇంటిస్థలం ఇచ్చే ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు.

మిగతా 2లో



## ఇలాగే కొనసాగితే.. అడవులు లేకుండా పోతాయి : సుప్రీంకోర్టు

న్యూఢిల్లీ : చెట్ల నరికివేతపై సుప్రీంకోర్టు గురువారం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. చెట్ల నరికివేత ఇలాగే కొనసాగితే.. మనకు అడవులు లేకుండా పోతాయని వ్యాఖ్యానించింది. పదేపదే మెరుపు వరదలు, హిమాలయాల్లో అక్రమంగా నరికివేయబడిన చెట్ల దుంగలు నదుల్లో ప్రవహించడాన్ని ప్రస్తావిస్తూ కోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. ఇటీవల వరద నీటిలో భారీ సంఖ్యలో చెట్ల దుంగలు కొట్టుకువెళుతున్న దృశ్యాలు సోషల్‌మీడియాలో వైరల్‌గా మారిన సంగతి తెలిసిందే. ఉత్తరాఖండ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్ముకాశ్మీర్, పంజాబ్ రాష్ట్రాల్లో మెరుపు వరదల గురించి కోర్టు తీవ్ర విచారం వ్యక్తం చేసింది. పర్యావరణ పరంగా సున్నితమైన హిమాలయాల్లో అడవులను నరికివేయడంతో పదే పదే ప్రకృతి విపత్తులు, మరణాలు సంభవిస్తున్నాయని పేర్కొంది."ఇది చాలా తీవ్రమైన సమస్య. వరదనీటిలో దుంగలు కొట్టుకువెళుతున్నట్లు కనిపిస్తోంది. ఇది ఇలాగే కొనసాగితే మనకు అడవులు కనిపించవు. పంజాబ్‌లో మొత్తం గ్రామాలు మునిగిపోయాయి. అభివృద్ధి అవసరమే కానీ పర్యావరణం, ప్రాణాలను పణంగా పెట్టడం సరికాదు " భారత ప్రధాన న్యాయమూర్తి బి.ఆర్.గవాయ్ వ్యాఖ్యానించారు.

మిగతా 2లో



## తురకపాలెంలోని మరణాల కారణాలపై సమగ్ర అధ్యయనం చేయాలి

**✧'సర్వైలెన్స్' వ్యవస్థను పటిష్ఠం చేయాలి✧ఉన్నతాధికారులకు మంత్రి సత్యకుమార్ ఆదేశాలు✧తురకపాలెం మరణాలపై మంత్రి సత్యకుమార్ సమీక్ష**

ప్రజాభూమిప్రతినిధి,గుంటూరు

గుంటూరు రూరల్ మండలం తురకపాలెంలోని మరణాలకు దారితీసిన కారణాలను సమగ్రంగా పరిశీలించాలని రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులను ఆదేశించారు. సాధారణ సరళికి భిన్నంగా జులై నుంచి సెప్టెంబరు 3వ తేదీ మధ్య 23 మరణాలు జరిగినప్పుడు.. అప్రమత్తం కావడంలో వెనకబడకూడదన్నారు. రాష్ట్ర సచివాలయంలో గురు వారం మంత్రివర్గ సమావేశం ప్రారంభానికి ముందు తురకపాలెంలో మరణా లపై రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు, ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండియన్, డీఎంఈ డాక్టర్ రఘు నందన్ లతో మంత్రి సమీక్ష జరిపారు.గుంటూరు ప్రభుత్వ మెడికల్ కాలేజీ ల్యాబ్ నుంచి వచ్చే బాధితుల రక్త నమూనాల పరీక్షల ఫలితాలకు అనుగుణంగా త్వరలో తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

మిగతా 2లో



**✧గత ప్రభుత్వంలో కన్నా ఎక్కువ యూరియా మార్క్ ఫెడ్ ద్వారా పంపిణీ చేశాం✧కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా**

## పారదర్శకంగా యూరియా సరఫరా, పంపిణీ చేస్తున్నాం

**అవాస్తవం✧ఈ-కేవైసీ పూర్తయిన రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమ✧వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు**

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర వ్యాప్తంగా రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని యూరియా సరఫరా, పంపిణీని ప్రభుత్వం పూర్తిగా పారదర్శకంగా నిర్వహిస్తోందని వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తెలిపారు. రైతులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ప్రతి ఒక్కరికి అవసరమైనంత యూరియా సమయానికి అందేలా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో యూరియా సరఫరా, పంపిణీ వ్యవస్థను పర్యవేక్షిస్తూ, ఎక్కడా కొరత తలెత్తకుండా తగినన్ని నిల్వలు సిద్ధం చేశామని, ఏవైనా అవకతవకలు లేకుండా రైతులకు నేరుగా యూరియా చేరేలా కఠిన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.

మిగతా 2లో

## సుప్రీంకోర్టులో పిన్నెల్లి సోదరులకు ఊరట

న్యూఢిల్లీ:పల్నాడు జిల్లాలో సంచలనం సృష్టించిన జంట హత్యల కేసులో ఆరోపణలు ఎదు ర్కొం టున్న వైసీపీ మాజీ ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి, ఆయన సోదరుడు వెంకట్రామిరెడ్డికి దేశ అత్యున్నత న్యాయస్థానంలో భారీ ఊరట లభించింది. ఈ కేసులో వారిని అరెస్ట్ చేయకుండా సుప్రీంకోర్టు మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. తమకు ముందస్తు బెయిల్ నిరాకరిస్తూ ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ పిన్నెల్లి సోద రులు దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ జరిపిన ధర్మాసనం ఈ మేరకు ఆదేశాలు ఇచ్చింది.



లోపలి పేజీలో

## సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభకు భారీగా ఏర్పాట్లు

**వైసీపీ దుష్ప్రచారానికి సమాధానం అనంతపురం నుంచి ఇస్తాం : ఎమ్మెల్యే దగ్గుపాటి, రాష్ట్ర, జిల్లా టీడీపీ నాయకులు**



## కామారెడ్డిలో ఏరియల్ సర్వే చేసిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

ప్రజాభూమిప్రతినిధి,కామారెడ్డి :-

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కామారెడ్డి జిల్లాలో వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే నిర్వహించారు. ఆయన వెంట టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఉన్నారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో ఏరియల్ సర్వే చేయడంతో పాటు బాధితులతో ఆయన మాట్లాడారు.వరద నష్టంపై కలెక్టరేట్‌లో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. వరదల కారణంగా ఎంత నష్టం జరిగింది, ఎన్ని నిధులు అవసరమో నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. మరమ్మతులు, నిర్మాణాలు తాత్కాలికంగా కాకుండా శాశ్వత ప్రాతిపదికన చేపట్టాలని సూచిం చారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం ఉంటేనే వరద నష్టాలను తగ్గించగలమని ముఖ్యమంత్రి అన్నారు. ఎవరికి వారు ఉంటామంటే క్రైసిస్ మేనేజ్‌మెంట్ చేయలేమని ఆయన స్పష్టం చేశారు. ఎరువుల పంపిణీలో సమన్వయం లోపం వల్లే సమస్యలు వస్తున్నాయని ఆయన వ్యాఖ్యానించారు.యూరియా పంపి ణీలో ముందుగా రైతులకు టోకెన్లు ఇచ్చి గందరగోళం లేకుండా చూడాలని సూచించారు. సమస్య వచ్చినప్పుడు రాజకీయాలకు అతీతంగా వ్యవహరించాలని ఆయన అన్నారు. ఉమ్మడి నిజామాబాద్ జిల్లా సమస్యలపై 15 రోజుల తర్వాత మరోసారి సమీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు.



## లిక్కర్ స్కాం పేరుతో సజ్జల భార్గవపై చేసిన ఆరోపణలు అవాస్తవం

**✧కట్టుకథలతో బురదచల్లేందుకు ఎల్లో మీడియా యత్నం✧ నారా లోకేష్‌కు భీమ్ సంస్థ డైరెక్టర్ ప్రధ్యుమ్నా సన్నిహితుడు✧గతంలో ప్రధ్యుమ్నా స్టూడియో-ఎన్ లో డైరెక్టర్‌గా పనిచేశాడు✧ఆ చానెల్‌ను నారా లోకేష్ ప్రమోట్ చేశాడు✧భీమ్ సంస్థకు కనీసం బ్యాంక్ ఖాతా కూడా లేదు✧ఆ సంస్థ ద్వారా లిక్కర్ స్కాం డబ్బు ఎలా మళ్ళించగలరు?✧సూటిగా ప్రశ్నించిన సజ్జల రామకృష్ణారెడ్డి**

ప్రజాభూమిప్రతినిధి,తాడేపల్లి:-

లేని లిక్కర్ స్కాంలో రోజుకో కట్టుకథను ప్రచారంలోకి తెచ్చి వైయస్ఆర్‌సీపీపై బురద చల్లడమే ఎల్లో మీడియా పనిగా పెట్టుకుందని, వారికి తప్పుడు సమాచారాన్ని సిద్దం చేసి ఇవ్వడమే సిట్ తన దర్యాప్తుగా మార్చుకుందని వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర సమన్వయకర్త సజ్జల రామకృష్ణారెడ్డి మండిపడ్డారు. తాడేపల్లి వైయస్ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో మీడియాతో మాట్లాడుతూ... లిక్కర్ స్కాంలో సజ్జల భార్గవపై ఈనాడు తన కథనంలో చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. అసలు బ్యాంక్ ఖాతా కూడా లేని భీమ్ కంపెనీ ద్వారా లిక్కర్ స్కాం నిధులను మళ్ళించినట్లు అర్థంలేని కథనాలను ఎలా ప్రచురిస్తున్నారో చెప్పాలన్నారు. భీమ్ సంస్థలో డైరెక్టర్‌గా ఉన్న ప్రధ్యుమ్నా మంత్రి నారా లోకేష్‌కు అత్యంత సన్నిహితుడని, గతంలో లోకేష్ ప్రమోట్ చేసిన స్టూడియో ఎన్‌లో ప్రధ్యుమ్నా డైరెక్టర్ గా చేసిన విషయం వాస్తవం కాదా అని నిలదీశారు. హైదరాబాద్ కేంద్రంగా ఒక ఫేక్ న్యూస్ ఫ్యాక్టరీని చంద్రబాబు, లోకేష్‌లు నిర్వహిస్తూ, నిత్యం అబద్దాలను ప్రచారంలోకి తేవడమే పనిగా పెట్టుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఆయనేమన్నారంటే...ఎల్లో మీడియా ఈనాడులో నా కుమారుడు సజ్జల భార్గవపై లిక్కర్ స్కాంతో సంబంధం ఉన్నట్లుగా పచ్చి అబద్దాలతో కూడిన కథనాన్ని ప్రచురించారు. ఈ కథనంలో చేసిన ఆరోపణలు పూర్తి అవాస్తవం. ఈ రోజు సిట్ అనే అధికారిక హోదా ఉన్న యంత్రాంగాన్ని అడ్డం పెట్టుకుని దాని పేరు మీద ఎల్లో మీడియా తాము అనుకున్నవన్నీ కథనంలో రాశారు.

మిగతా 2లో

# సంపాదకీయం

## ఆర్థిక మాంద్యంలోకి అమెరికా?



డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధ్యక్షుడిగా వచ్చిన తర్వాత అమెరికా ఆర్థిక విధానాలు ప్రపంచవ్యాప్తంగా చర్చనీయాంశమవుతున్నాయి. ఆయన విధించిన టారిఫ్‌లు, ఇమ్మిగ్రేషన్‌పై కఠిన నిర్ణయాలు "అమెరికా ఫస్ట్" విధానం ఆర్థిక వ్యవస్థకు ఊతం కాకుండా భారంగా మారుతున్నాయి.ప్రస్తుతం అమెరికాలో ద్రవ్యోల్బణం 2.7% వద్ద ఉన్నప్పటికీ, రాబోయే కాలంలో ఇది 3–4% మధ్య పెరిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. అంటే ఆహారం, దుస్తులు, వాహనాల వంటి అవసరమైన వస్తువుల ధరలు పెరిగి, వినియోగదారుల కొనుగోలు శక్తి బలహీనపడుతుంది. దీంతో వ్యాపారాలు కూడా తగ్గిన డిమాండ్‌ను ఎదుర్కోవాల్సి వస్తుంది. ధరల పెరుగుదలలో కీలక కారణం టారిఫ్‌లు కావడం గమనార్హం.ఉద్యోగాల సృష్టి అంచనాలకు తగ్గట్లుగా జరగడం లేదు. జూలైలో కేవలం 73 వేల కొత్త ఉద్యోగాలు రావడం, అంతకు ముందు నెలల్లో లక్షల కొద్దీ ఉద్యోగాలు తగ్గడం నిరుద్యోగత పెరుగుతున్న సంకేతాలు. టారిఫ్‌ల వల్ల వ్యాపారాల లాభాలు తగ్గడం, ఇమ్మిగ్రేషన్ పరిమితుల వల్ల కార్మిక శక్తి కొరత ఏర్పడటం వంటి అంశాలు ఉపాధి సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి.కెనడా, మెక్సికో, చైనా వంటి దేశాలపై ట్రంప్ విధించిన భారీ టారిఫ్‌లు అమెరికా కంపెనీల ఖర్చులను పెంచుతున్నాయి. దీనికి ప్రతీకారంగా ఆ దేశాలు కూడా టారిఫ్‌లు విధిస్తే, వాణిజ్య యుద్ధం మరింత ముదురుతుంది. ఈ పరిస్థితుల్లో అమెరికా వినియోగదారులు అదనంగా సంవత్సరానికి సగటు 1,200–1,300 డాలర్లు ఖర్చు చేయాల్సి వస్తుందని అంచనా.ద్రవ్యోల్బణం 2% దాటిపోయిన పరిస్థితుల్లో వడ్డీ రేట్లను తగ్గించడం ఫెడరల్ రిజర్వ్‌కి సులభం కాదు. వడ్డీ రేట్లు తగ్గించినా, టారిఫ్‌లు, ఇమ్మిగ్రేషన్ విధానాలు వంటి నిర్మాణాత్మక సమస్యలను పరిష్కరించలేవు. కాబట్టి ఫెడరల్ రిజర్వ్ చర్యలు పరిమితమైన ఫలితాలను మాత్రమే ఇవ్వగలవు.అమెరికా ఆర్థిక వ్యవస్థ ప్రస్తుతం ప్రమాద అంచున నిలిచింది. పెరుగుతున్న ద్రవ్యోల్బణం, ఉద్యోగాల క్షీణత, టారిఫ్‌ల దుష్ప్రభావం కలిసి మాంద్యం వైపు నెడుతున్నాయి. 2008 మాదిరిగానే మరోసారి పెద్ద ఆర్థిక సంక్షోభం తలెత్తే అవకాశం ఉందని మూడీస్ అనలిటిక్స్ హెచ్చరిస్తోంది. ట్రంప్ ఆర్థిక విధానాలు అమెరికాకు రక్షణ కవచంగా కాకుండా, భవిష్యత్తు మాంద్యానికి కారణమయ్యే ప్రమాదం ఎక్కువగా ఉంది.

# రూ.25 లక్షల వరకూ ఉచిత చికిత్స

మొదటిపేజీ తరువాయి

మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు: భావ ప్రకటన స్వేచ్ఛ ఉండొచ్చు కానీ అది శృతి మించకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల్లో తప్పుడు పోస్టుల నివారణకు తీసుకురావాల్సిన విధి విధానాలకు మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయాలని సీఎం నిర్ణయించారు. హోంమంత్రి అనిత, నాదెండ్ల మనో హర్, అనగాని, పార్థసారథిలతో ఉపసంఘం ఏర్పాటుకు నిర్ణయం తీసుకున్నారు. కొత్త చట్టం తీసుకొచ్చేందుకు నిబంధనల రూపకల్పనకు ఉపసంఘం కృషి చేయనుంది.

తప్పుడు పోస్టులు పెట్టే వారిపై కఠిన చర్యలు ఉండేలా చట్టం ఉండాలని సీఎం వ్యాఖ్యానించారు. అక్రమ నిర్మాణాలు క్రమబద్ధీకరణకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇకపై ఇలాంటి పరిణామాలు చోటు చేసుకోకుండా అధికారులు కఠినంగా ఉండాలని చంద్రబాబు ఆదేశించారు. మంత్రివర్గ సమా వేశం అనంతరం తాజా రాజకీయ అంశాల పై సహచరులతో చర్చించారు.

31-8-2025 వరకు నిర్మించిన అనధికార కట్టడాలు క్రమబద్ధీకరించాలని నిర్ణయించారు. ఇకపై నిర్మించే అనధికార కట్టడాలను వెంటనే కూల్చివేయాలని సీఎం ఆదేశారని, చిత్తూరు జిల్లాలో 2 పరిశ్రమల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదించినట్లు మంత్రి తెలిపారు. మదర్ డెయిరీ ద్వారా రూ.425 కోట్లు, ఏస్ ఇంటర్నేషనల్ సంస్థ రూ.750 కోట్లు పెట్టుబడులకు ప్రతిపాదనలు వచ్చినట్లు వెల్లడించారు. ఎస్ఐపీబీ భేటీలో చర్చించి ఆమోదించిన పెట్టుబడులకు ఆమోదం తెలిపినట్లు చెప్పారు. పెట్టుబడులకు సంబంధించిన 11 పాలసీలకు కేబినెట్ ఆమోదించారు.

మడకశిరలో రూ.1,197 కోట్ల పెట్టుబడితో హెచ్ఎఫ్‌సీఎల్ పరిశ్రమ ఏర్పాటుకు, విశాఖ, అమరావతి, మంత్రాలయంలో స్టార్ హోటళ్ల ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం తెలిపారు.

**కేంద్రానికి అభినందనలు తెలిపిన కేబినెట్:** జీఎస్టీ సంస్కరణలు తీసుకొచ్చిన కేంద్ర ప్రభుత్వానికి మంత్రివర్గం అభినందనలు తెలిపింది. భారత్ త్వరలోనే ప్రపంచంలో తొలి 3 స్థానాల్లో ఉంటుందని సీఎం అభిప్రాయపడ్డారు. 2047 లక్ష్యాలకు అనుగుణంగా మొదటి స్థానంలో నిలుస్తామని సీఎం వెల్లడించారు.

**సుగాలి ప్రీతి కేసు ప్రస్తావించిన సీఎం:** సుగాలి ప్రీతి అనుమానాస్పద మృతి కేసు సీబీఐకి అప్పగించిన విషయాన్ని మంత్రులతో ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రస్తావించారు. సుగాలి ప్రీతి కుటుంబానికి న్యాయం చేయాల్సిన బాధ్యత మనపై ఉందని స్పష్టం చేశారు. కుటుంబానికి అండగా నిలిచినందుకు రాజకీయంగా తనని టార్గెట్ చేస్తున్నారని పవన్ కల్యాణ్ ఆవేదన వ్యక్తం చేశారు. స్వార్థ రాజకీయాలు కోసం చేసే విషప్రచారాన్ని ధీటుగా తిప్పికొడదామని వెల్లడించారు. యూరియా నిల్వలపైన జరుగుతున్న దుష్ప్రచారం పైనా చర్చించారు. రాష్ట్రంలో ఎరువులు ఇబ్బందులు లేకండా చేసుకున్నా వైఎస్సార్సీపీ దుష్ప్రచారం చేసిందని చంద్ర బాబు మండిపడ్డారు. సమస్య లేకుండా చేసుకున్నా సరైన సమయంలో వైఎస్సార్సీపీ దుష్ప్రచారాన్ని తిప్పికొట్టలేదని అన్నారు. శాఖల మధ్య సమన్వయంతో ఇకపై ఇలాంటి దుష్ప్ర చారాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సామాజిక మాధ్యమాల్లో పెట్టే పోస్టులకు ఆధార్ అకౌంటబిలిటీ లాంటిది ఉండేలా చట్టం ఉండాలనే అంశంపై చర్చ జరిగింది.

**విమర్శలను సమర్థంగా తిప్పికొడదాం:** ఎన్డీఏ భాగస్వామి పక్షాలపై ఎలాంటి విమర్శ వచ్చినా గట్టిగా తిప్పికొట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు సహచరులకు సూచించారు. మోదీ తల్లిపై రాహుల్ గాంధీ విమర్శలను సకాలంలో తిప్పికొట్టాల్సి ఉందన్నారు. కూటమి పార్టీలుగా పరస్పరం సహకరించుకుంటూ ఎవరిపై ఎలాంటి విమర్శ వచ్చినా సమర్థంగా తిప్పికొడదామని తెలిపారు.

కిలేడీ అరుణ వ్యవహారంలో అధికారులు సరైన రీతిలో సందించకపోవటం వల్ల నేతలు నింద పడాల్సి వస్తోందని నాదెండ్ల మనోహర్ వ్యాఖ్యానించారు. శ్రీకాంత్‌కు అరుణ పెరోల్ ఇప్పించిన ఘటనలో అధికారులు కూడా స్పందించి ఉండాల్సిందన్నారు. సుగాలి ప్రీతి అంశంలోనూ గత ప్రభుత్వ నిర్లక్ష్యంపై అధికారులు మాట్లాడితే బాగుండేదని మనోహర్ అభిప్రాయపడ్డారు.

## ఇలాగే కొనసాగితే.. అడవులు లేకుండా పోతాయి

మొదటిపేజీ తరువాయి

ఈ అంశంపై జోక్యం చేసుకోవాలని సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతాను ఆదేశించింది.

అలాగే భారత జాతీయ రహదారి అథారిటీ (ఎన్‌హెచ్ఎఐ)కి నోటీసులు జారీ చేసింది. వరదల సమయంలో చండీగఢ్ , మనాలి మధ్య ఉన్న 14 సొరంగాలు మరణ ఉచ్చులుగా మారనున్నాయని పిటిషనర్ అనామిక రాణా తరపున న్యాయవాది ఆకాష్ వశిష్ట పేర్కొన్నారు. ఇటీవల వరదల సమయంలో సొరంగం లోపల 300మంది చిక్కుకుపోయారని అన్నారు.

## తురకపాలెంలోని మరణాల కారణాలపై సమగ్ర అధ్యయనం చేయాలి

మొదటిపేజీ తరువాయి

గ్రామంలోని ప్రజలందరికీ కిడ్నీల పనితీరు పరీక్షలు, హెచ్బీఎ1సీ (షుగర్), బీపీ టెస్టులు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు.తురకపాలెం ఘటన నేపథ్యంలో సర్వైలెన్స్ వ్యవస్థలో తగిన మార్పులు చేయాలన్నారు. సమాచార సేకరణలో లోపం ఉండకూడదన్నారు. తురకపాలెంలో ఎక్కువగా నమోదైన మరణాలను ముందుగా గమనించి, విశ్లేషించడంలో జాప్యం జరిగిందని అధికారులు మంత్రికి వివరణ ఇచ్చారు. ప్రస్తుత వ్యవస్థలో క్షేత్రస్థాయిలో వైద్య సిబ్బంది మరణాల వివరాలు, తగు కారణాల విశ్లేషణకు చేపట్టే ఏర్పాటు లేనందున తగు సమయంలో పసిగట్టలేకపోయారని అధికారులు వివరించారు. సమీక్షా సమావేశంలో వైద్య ఆరోగ్య శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కృష్ణబాబు మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మరణాల వివరాలు, కారణాల నమోదుకు చర్యలు చేపడతామన్నారు.

తురకపాలెంలో క్షేత్రస్థాయి పర్యటన ద్వారా గుర్తించిన అంశాలను మంత్రికి డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ డాక్టర్ జి.రఘునందన్ వివరించారు. జులైలో 10, ఆగస్టులో 10, సెప్టెంబరు 3వ తేదీ వరకు ముగ్గురు ప్రాణాలు విడిచారన్నారు. తురకపాలెంలోని బాధితుల నుంచి సేకరించిన రక్త నమూనాల పరీక్షల ఫలితాలు రావాల్సి ఉందన్నారు. తురకపాలెంలోని పరిస్థితులు అదుపులో ఉన్నాయని తెలిపారు. మంత్రి ఆదేశాల మేరకు డీఎంఈ డాక్టర్ రఘునందన్ తో పాటు ఇతర వైద్యుల బృందం బుధవారం నాడు తురకపాలెం గ్రామంలో పర్యటించి పరిస్థితిని సమీక్షించారు.

## పారదర్శకంగా యూరియా సరఫరా, పంపిణీ చేస్తున్నాం

మొదటిపేజీ తరువాయి

రైతుల ప్రయోజనమే ప్రభుత్వ లక్ష్యమని, యూరియా సరఫరాలో అవినీతి, అక్రమాలకు అవకాశం లేకుండా పారదర్శక విధానాన్ని అమలు చేస్తూ, ఎక్కడ సమస్య తలెత్తినా వెంటనే పరిష్కరించేలా వ్యవస్థను ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, యూరియా సమృద్ధిగా లభ్యమవుతుందని, తప్పుడు కథనాలు, మాటలు నమ్మోద్దని సూచించారు.

యూరియా సరఫరా లో గత వైసిపి ప్రభుత్వం కన్నా 48,478 మెట్రిక్ టన్నుల యూరియాను అధికంగా మార్క్ ఫెడ్ ద్వారా రైతు లకు పంపిణీ చేశామని మంత్రి తెలిపారు. కృత్రిమ కొరత సృష్టించి బ్లాక్ మార్కెట్ కు తరలించామనే వార్త పూర్తిగా అవాస్తవమని అన్నారు. గత ప్రభుత్వంలో మార్క్ ఫెడ్ ద్వారా సొసైటీలకు ఎరువుల సరఫరా నిర్వీర్యం చేస్తే కూటమి ప్రభుత్వం మార్క్ ఫెడ్ ను గాడిలో పెట్టి సొసైటీలకు అధిక మొత్తంలో యూరియా సరఫరా చేసి గ్రామీణ రైతాంగానికి అందుబాటులో ఉంచిన విషయం గుర్తించాలని తెలిపారు.

గతానికి భిన్నంగా మార్క్ ఫెడ్ :

ప్రైవేట్ పంపిణీ నిష్పతి ని 50 : 50 నుండి 70:30 పెంచామని, మార్కె ఫెడ్ ద్వారా (ఆర్ ఎస్ కే, పీఏసీఎస్) 20% ఎక్కువగా యూరియాను పంపిణీ చేసిన ఘనత కూటమి ప్రభుత్వానిది దక్కుతుం దన్నారు. 2021- 22 నుండి 2023 - 24 వరకు గత వైసిపి మూడు సంవత్సరాల సరాసరి యూరియా సరఫరా కేవలం 1,55,617 మెట్రిక్ టన్నులు కాగా ఈ ఒక్క సంవత్స రం(2025- 26)లో ఆగస్టు చివరి నాటికి 2,04,096 మెట్రిక్ టన్నుల యూరియాను రైతులకు సరఫరా చేసామని అన్నారు. గతంతో పోలిస్తే ఈ సంవత్సరం యూరియా సరఫరా 31% శాతం గతం కంటే ఎక్కువ అని తెలిపారు. ఏ ఒక్క రైతుకు యూరియా అందని పరిస్థితి రాకూడదనేది ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షఅని, రైతు శ్రేయస్సు కూటమి ప్రభుత్వం లక్ష్యం అని అన్నారు. విజిలెన్స్ రెవెన్యూ అధికారుల నిరంతర నిఘా, క్రమం తప్పని తనిఖీల ద్వారా అందుబాటు ధరలోనే మార్కెట్ లో యూరియా లభిస్తుందని, ఎటువంటి బ్లాక్ మార్కెట్ లేదని స్పష్టం చేశారు.

ఎటువంటి రాద్దాంతం చేయకుండా క్రమశిక్షణతో వరుసగా లైన్ లో సాగుతూ ఎరువులను తీసుకుంటున్న రైతులను మెచ్చుకుంటూ వాడుక భాషలో అందరికి అర్థమయ్యే విధంగా బఫే మాదిరిగా అన్న పదానికి వక్రభాష్యం పలకటం వైసీపీ వారి చౌక బారుతనానికి నిదర్శనని ఎద్దేవా చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రత్యేక చొరవ చూపించి ఎప్పటికప్పుడు కేంద్రంతో సంప్రదింపులు జరపడం ద్వారా మన రాష్ట్రానికి క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ఇతర రాష్ట్రాల కంటే అధిక మొత్తంలో యూరియాను కేంద్రం కేటాయించిందని తెలిపారు.

ఇప్పటివరకు గత ఏడాది కన్నా 87,880 మెట్రిక్ టన్నుల యూరియాను వివిధ పంటలకు రాష్ట్ర రైతాంగం వినియోగించిందన్నారు. రాష్ట్రంలో యూరి యా సరఫరా, పంపిణీ విషయంలో రైతులకు ఎటు వంటి ఇబ్బంది లేకుండా చేస్తున్నామని, ఎక్కడ నిరసనలు లేవని ,వాటిని అణిచివేసే ధోరణి ఉత్పన్నం కాదని ఈ ప్రభుత్వం అటువంటి అణిచివేత పనులు చేయదని తేల్చి చెప్పారు. నల్లబర్లీ పొగాకు ,కోకో ,తోతాపురి మామిడి ,ఉల్లి ధరల విషయాలలో ఆ పంటలకు మద్దతు ధర లేకపోయినా సీఎం చంద్ర బాబు నాయుడు చొరవతో వాటిని రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేసిన విషయాన్ని గోవర్ధన్ రెడ్డి గుర్తించాలని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

### ఈ-కేవైసీ పూర్తయిన రైతులకు అన్నదాత సుఖీభవ నగదు జమ

అన్నదాత సుఖీభవ- పీయం కిసాన్ పథకం ద్వారా అర్హత గల ప్రతి రైతు కుటుంబానికి సంవత్సరానికి రూ.20,000/- ఆర్థిక సహాయం అందచేసేందుకు తొలి విడతగా ఇప్పటికే 7 వేల రూపాయలను రైతులకు జమ చేసామని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. అర్హత కలిగి ఉండి కూడా ఈ పథకం లబ్ది పొందని రైతుల కోసం ఆగష్టు 3 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు అన్నదాత సుఖీభవ పోర్టల్ లోని గ్రీవెన్స్ మోడ్యూల్ అందుబాటులో ఉంచడం జరిగిందని, సంబంధిత అగ్రికల్చర్ అసిస్టెంట్ లు రైతుల ఫిర్యాదులు పోర్టల్ లో పరిచారని తెలిపారు.

ఈ ఫిర్యాదులన్నింటిని అన్నదాత సుఖీభవ మార్గదర్శకాల ప్రకారం అర్హతా ప్రామాణికాలతో రాష్ట్ర స్థాయిలో ధ్రువీకరణ చేయగా 36,722 మంది అర్హులు గా గుర్తించామని తెలిపారు. అర్హులయ్యుండి e –KYC లేక , రైతుల బ్యాంకు అకౌంట్ కి NPCI ACTIVATION లేని కారణంగా కొంతమంది రైతులకు ఈ పథకం లబ్ది అందలేదని, అలాంటి రైతులలో ప్రస్తుతంe-KYC చేయించుకున్న వారికి అలాగే NPCI ACTIVATION చేయించుకున్న వారికి, ఫిర్యాదుల ధృవీకరణలో అర్హతపొందిన రైతులతో కలిపి మొత్తం 47,161 మందికి సెప్టెంబర్ 4వ తేదీన మొదటి విడత లబ్ది రూ. 5000/- రూపాయల చొప్పున మొత్తం 23.58 కోట్లు విడుదల చేయడం జరిగిందని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు.

## లిక్కర్ స్కాం పేరుతో సజ్జల భార్గవపై చేసిన ఆరోపణలు అవాస్తవం

మొదటిపేజీ తరువాయి

సోషల్ మీడియాలో కూడా దీనిపైనే విషం చిమ్మే ప్రచారం ప్రారంభించారు. బ్యాంక్ ఖాతా కూడా లేని కంపెనీ సొమ్ము మళ్ళించగలదా? గతంలో వ్యాపార కార్యకలాపాలను నిర్వహించేందుకు భీమ్ అనే కంపెనీని ఏర్పాటు చేశాం. దాని ద్వారా ఎటువంటి కార్యక్రమాలు చేపట్టకపోవడం వల్ల అసలు ఆ కంపెనీకి బ్యాంకు ఖాతానే తెరవలేదు. ఈనాడు కథనం ప్రకారం లేని లిక్కర్ స్కాం ద్వారా జరిగిందని చెబుతున్న దానిలో అవినీతి సొమ్మును ఈ కంపెనీ ద్వారా ఇతరులకు మళ్ళించారని రాశారు. అసలు బ్యాంక్ ఖాతానే లేని కంపెనీ ద్వారా సొమ్మును ఎలా మళ్ళించగలరో ఈనాడు ప్రతికే చెప్పాలి. ప్రభుత్వం సృష్టించిన లిక్కర్ స్కాంలో నిజంగా ఏదైనా అవినీతి జరిగితే అది ప్రముఖంగా ఏపీ బేవరేజెస్ కార్పోరేషన్‌లోనే కనిపిస్తుంది. ఆర్డర్లు పొందిన డిస్లిలరీ కంపెనీ రికార్డుల్లో కనిపిస్తాయి.

కానీ అలాంటిది ఏమీ లేదని ప్రభుత్వమే చెబుతోంది. ప్రభుత్వ పాలసీ ప్రకారం జరిగిన దానిని స్కాం అని చెప్పేందుకు ఎలాంటి ఆధారం చూపలేకపోతున్నారు. గత చంద్రబాబు పాలనలో ఫైబర్‌నెట్, స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంల్లో చంద్రబాబు సంతకాలతో ఫైల్స్ ఉండటం, కేబినెట్‌లో నిర్ణయాలకు భిన్నంగా చేయడం, నేరు గా సొమ్ము బయటకు వెళ్ళడం, రికార్డులను మాయం చేయడం వంటి అక్రమాలను గుర్తించాం. వాటిపైన సిట్ దర్యా ప్తు చేసి కేసులు నమోదు చేసింది. ఈ దర్యాప్తులకు సం బందించి ఇప్పుడు కూటమి ప్రభుత్వంలో చేస్తున్న మాదిరిగా అనుకూల మీడియాకు రోజుకో కట్టుకథను లీక్ చేసి, వార్తలు రాయించలేదు. వాస్తవంగా చంద్రబాబు అవినీతికి సంబంధం ఉన్న వారి పేర్లు, వారి సంస్థల పేర్లు మాత్రమే బయటకు వచ్చాయి. ఇప్పటిలా పేపర్ల కోసం కథలు సృష్టించడం, బురదచల్లే వార్తలు రాయించడం జరగలేదు. ఎందుకంటే అప్పుడు జరిగింది నిజమైన స్కాం కాబట్టి.

ఈ రోజు చంద్రబాబుకు స్కాం అనేది కనిపించకపోయినా, ఏదో అవినీతి జరిగిపోయినట్లు ఎలా చిత్రీకరించాలి, ప్రజల్లోకి ఎలా ప్రచారంలోకి తీసుకు పోవాలనే దానిలో భాగంగానే ఎల్లో మీడియా ఈనాడు, ఆంధ్రజ్యోతిలో కట్టుకథలను లీక్ చేసి, సంబంధం లేని వారి పేర్లను ఇరికించి, తప్పుడు కథనాలు రాసి, అవే నిజాలన్నట్లుగా ప్రచారం చేస్తున్నారు. వారికి సంబంధిం చిన టీవీ చానెల్స్‌లో డిబేట్లు పెట్టి, మరింత విస్తృతంగ ప్రచారం చేస్తున్నారు. సజ్జల భార్గవపై బురదచల్లే కుట్ర కూటమి ప్రభుత్వం సృష్టించిన లిక్కర్ స్కాంలో విచారణ పేరుతో యాక్టివిటీ లేని భీమ్ కంపెనీని తీసుకువచ్చి, సజ్జల భార్గవకి దీనితో సంబంధం ఉందంటూ, ఇక్కడి నుంచే డబ్బు మళ్లించారంటూ కట్టుకథలను వండివారుస్తున్నారు. ఆ కంపెనీకి ప్రద్యుమ్నా అనే వ్యక్తి డైరెక్టర్‌గా ఉన్నారు. గత ఏడాది ఎన్నికలకు ముందు చెక్‌పోస్ట్ వద్ద పట్టుబడిన డబ్బు తన కంపెనీకి చెందినదేనని ఆయన క్లెయిమ్ చేసుకున్నరాడు. అప్పుడు లిక్కర్ స్కాం అంటూ కేసు వస్తుందని కూడా ఎవరికీ తెలియదు. అతడిని ఈ కేసులో ఇన్వాల్వ్ చేయాలనే ఉద్దేశంతో చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి చుట్టూ ఒక కథ అల్లి, దానిలో భీమ్ డైరెక్టర్ ప్రద్యుమ్నాను కూడా కలిపి ఇష్టం వచ్చినట్లుగా కేసులు పెడుతున్నారు. ప్రద్యుమ్నా అనే వ్యక్తి గతంలో స్టూడియో-ఎన్ డైరెక్టర్‌గా పనిచేశాడు. ఈ చానెల్‌ను నారా లోకేష్ ప్రమోట్ చేశాడు. నార్నె శ్రీనివాసరావు ఎండీగా, ప్రద్యుమ్నా డైరెక్టర్‌లుగా ఈ ఛానెల్‌ను ప్రారం భించారు.

నారా లోకేష్‌తో వారికి సన్నిహిత సంబం ధాలు ఉన్నాయి. నారా లోకేష్‌తో స్టూడియో-ఎన్ కు ఉన్న అనుబంధానికి సంబంధించిన ఆధారాలు కూడా ఉన్నాయి. వాటిని ఈ సందర్భంగా ఈ మీడియా సమావేశంలో చూపిస్తున్నాం. పాలన లేదు, అడ్డగోలుగా కమీషన్ల రాజ్యం, మాఫియా పాలన సాగుతోంది. ప్రతిదానిలో డబ్బు దండుకోవడమే లక్ష్యంగా పెట్టుకున్నారు. కిందిస్తాయి నుంచి పై స్థాయి వరకు ఈ దోపిడీ జరుగుతోంది. రెడ్‌బుక్ రాజ్యాంగంతో అరాచకం సృష్టిస్తున్నారు. దీని ఎఫెక్ట్ ఏమిటో రాబోయే రోజుల్లో ప్రజాతీర్పు ద్వారా వారికి అర్థమవుతుంది. చంద్రబాబు, లోకేష్‌ల అండ చూసుకుని అక్రమాలకు పాల్పడిన అధికారులు, నాయకలు, కార్యకర్తలకు ఈస్ట్‌మన్ కలర్‌లో పిక్చర్ కనిపిస్తుంది. చంద్రబాబు తనను తాను కాపాడుకునేందుకే ఢిల్లీకి వెడుతున్నారు. తండ్రీ, కొడుకు ఢిల్లీకి పైరవీల కోసమే వెళుతున్నారు.

ప్రజాభూమి

ఎన్టీఆర్, కృష్ణ 3

శుక్రవారం, 5 సెప్టెంబర్, 2025

## రైతులకు డ్రోన్ పై అవగాహన కార్యక్రమం

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పెద్దనాగులవరం గ్రామంలో ఆత్మ వారి సౌజన్యంతో డ్రోన్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని కే. బుజ్జి బాయ్ మాట్లాడుతూ రైతులు సులభంగా పురుగుమందుల పిచికారి చేసుకోవచ్చని సూచించారు. మన మార్కాపురం మండలంలో పత్తి, కంది, మిరప పంటల సాగు విస్తీర్ణం అధికంగా ఉన్నందున రైతులందరూ డ్రోన్ ను ఉపయోగించడం ద్వారా సమయము, కూలీ ఖర్చు తగ్గుతుందని తెలియజేశారు .నానో యూరియా( ద్రవరూప యూరియా )500 ml 225/- రూపాయలకు మార్కెట్లో అందుబాటులో ఉంది, నానో డిఏపి( ద్రవరూప డిఏపి) లీటరు 595/- రూపాయలకు లభిస్తుంది కావున పొలం దగ్గరకు తీసుకు వెళ్లడం కూడా సులభతరం, సాధారణ ఎరువులలా బస్తాలు మోయనవసరం లేదు, కావున నానో యూరియా, డీఏపీలను డ్రోన్స్ ద్వారా పిచికారి చేసుకోవాల్సిందిగా రైతులకు సూచించారు. డ్రోన్ ద్వారా ఒక ఎకరమునకు మందు పిచికారీ చేయుటకు 350 /-రూపాయలు చెల్లించవలసి ఉంటుంది అని తెలియజేశారు.వివిధ రకాల పురుగుమందులు, తెగులు మందులను పిచికారీ చేసుకోవచ్చని తెలియజేశారు. రైతులు శారీరక శ్రమ తగ్గించుకొని టెక్నాలజీని.వినియోగించుకోవాల్సినదిగా సూచించారు.ఈ కార్యక్రమంలో ఆత్మ సిబ్బంది, వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## జీఎస్టీ స్లాబ్స్‌లో చారిత్రాత్మక మార్పులు.. దేశ ప్రజలకు దీపావళి కానుక :

### బీజేపీ రాష్ట్ర.నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం భారత ప్రధాని నరేంద్రమోదీ దూరదృష్టి నాయకత్వంలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్. సమర్థ వంతమైన మార్గదర్శకత్వంలో జీఎస్టీ వ్యవస్థలో చారిత్రాత్మక మార్పులు చోటుచేసుకున్నాయని బీజేపీ నేత డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభిప్రాయ పడ్డారు. జీఎస్టీ స్లాబ్స్ పాలసీపై విలేకరులతో మాట్లాడిన ఆయన.. నూతన జీఎస్టీ స్లాబ్స్ పాలసీతో ముందుగానే యావత్ దేశ ప్రజలకు దీపావళి కానుక లభించిందని తెలిపారు. రైతుల నుండి వ్యాపారవేత్తల వరకు, కుటుంబాల నుండి పరిశ్రమల వరకు అందరికీ మేలు చేసేలా ఈ నిర్ణయం ఉందన్నారు. ముఖ్యంగా రైతులకు పెద్ద ఊరట లభించిందని.. ట్రాక్టర్ టైర్లు, ట్రాక్టర్లు, బయో-పెస్టిసైడ్స్, డ్రిప్ ఇరిగేషన్ సిస్టమ్స్, వ్యవసాయ యంత్రాలపై జీఎస్టీని 18, 12 శాతం నుండి 5 శాతానికి తగ్గించారని తెలిపారు. పెట్రోల్, డీజిల్ హైబ్రిడ్ కార్లు, మూడు చక్రాల వాహనాలు, 350 సీసీ లోపు మోటార్ సైకిళ్లు, సరుకు రవాణా వాహనాలపై పన్ను 28 శాతం.నుండి. 18.శాతానికి.తగ్గించారన్నారు. మొత్తం మీద ఈ నూతన జీఎస్టీ సంస్కరణలు ప్రజలకు ఊరటను కలిగించడమే కాకుండా, చిన్న వ్యాపారులు,ఎమ్ఎస్ఎమ్ఈ లకు కూడా మేలు చేస్తాయని డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి అభిప్రాయపడ్డారు.వస్తువులుచవకగా.అందుబాటులోకి రావడం వల్ల సాధారణ ప్రజలకు సౌలభ్యం పెరుగుతుందని, అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని ఆయన తెలిపారు.

## రాయవరంలో ఘనంగా గణేష్ మహారాజ్ నిమజ్జనం

ప్రజాభూమి ,మార్కాపురం,



మార్కాపురం మండల పరిధిలో ని రాయవరం గ్రామంలో వినాయక నిమజ్జన కార్యక్రమము గురువారం న కన్నుల పండుగగా జరిగింది.. వినాయక చవితి పండుగ రోజు నుండి తొమ్మిది రోజులపాటు ప్రతిరోజు భక్తి శ్రద్ధలతో గణనాధునికి ప్రత్యేక పూజలు,అలంకరణతో పూజలు నిర్వహించారు..విద్యుత్ ద్వీప కాంతులతో ప్రత్యేక ఆకర్షణగా వినాయకుడు నిలిచాడు..తొమ్మిది రోజులు పాటు భక్తులు జై బోలో గణేష్ మహరాజ్ కు జై అంటు నినాదాలతో వినాయకుడిని ఆరాధించారు..అనంతరం తొమ్మిద వ రోజు అనగా గురువారం నజై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ కోలాహలంగా నిర్వహించి స్వామి వారి లడ్డు పాట 1081000ఒక లక్ష 81,000 రూపాయలు పాట పాడినవారు ఈర్ల సైదులు వాళ్ల కుటుంబ సభ్యులు లడ్డు తగ్గించుకున్నారు అనంతరం గ్రామంలోని పిల్లలు పెద్దలు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని గణ నాధుడిని ప్రత్యేక అలంకరణతో చేసిన వాహనంలో ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జన కార్యక్రమాన్ని నిర్వహించారు.

## పాఠశాల అభివృద్ధికి కృషి చేయడం సంతోషకరం

ప్రజాభూమి, వేంపల్లె

ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి ఉపాధ్యాయుడు వెంకటేష్ కృషి చేయడం సంతోషకరమని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ నాగేంద్ర, పశువర్ధక శాఖ ఎడి రవీంద్రనాథ్ రెడ్డిలు పేర్కొన్నారు. గురువారం అలిరెడ్డిపల్లెలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుడు వెంకటేష్ కు గంగ రూరల్ ఎన్ రోల్ మెంట్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో స్థానిక డిగ్రీ కళాశాలలో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు నాణ్యమైన విద్యా బోధన చేసేందుకు ఉపాధ్యాయుడు వెంకటేష్ కృషి అభినందనీయం అన్నారు. ప్రయివేటు పాఠశాలలకు వెళ్లకుండా ప్రభుత్వ పాఠశాలలో నే విద్యార్థులు చదువు కొనే విధంగా తల్లిదండ్రులకు సలహాలు ఇచ్చి పాఠశాలలో విద్యార్థుల శాతం పెంచడం జరిగిందని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు కూడ ఆయా రంగాల్లో ఉన్నత స్థాయిలో ఉన్నారని తెలిపారు. ప్రభుత్వం విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో గంగ రూరల్ ఎన్ రోల్ మెంట్ వెల్ఫేర్ అధ్యక్షుడు శివ, డిగ్రీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.



## ఐఎఫ్ఆర్ -2026 నిర్వహణకు యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలి

### సమన్వయ కమిటీ సమా వేశంలో జిల్లా కలెక్టర్ హరేంధిర ప్రసాద్

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 నుంచి 20వ తేదీ మధ్యలో జరగనున్న ఐఎఫ్ఆర్ (ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ) – 2026 నిర్వహణకు అధికార యంత్రాంగం సన్నద్ధంగా ఉండాలని, ఇప్పటి నుంచే సంబంధిత పనులను పూర్తి చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పేర్కొన్నారు. కలెక్టరేట్ మీటింగు హాలులో ఐఎఫ్ఆర్ సమన్వయ కమిటీ సభ్యులైన పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ, డీసీపీ అజిత, కమాండర్ వై.కె. కిశోర్, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంస్థల ప్రతినిధులతో గురువారం జరిగిన సమావేశంలో పలు అంశాలపై చర్చించారు. వచ్చే ఏడాది ఫిబ్రవరి 15 – 20 వరకు ఐఎఫ్ఆర్ తో పాటు, మిలాన్ వేడుకలు కూడా జరుగుతాయని, దానికి సంబంధించిన ఏర్పాట్లు కూడా చేసుకోవాలని సూచించారు. రాష్ట్రపతి, దేశ ప్రధాని, ఇతర ప్రముఖులతో పాటు, సుమారు 135 దేశాల నుంచి ప్రతినిధులు ఐఎఫ్ఆర్ వేడుకల్లో భాగస్వామ్యం అవుతారని, కావున అందరూ అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ అన్నారు. ఎన్.హెచ్.ఏ.ఐ., గెయిల్, హెచ్పీసీఎల్ తదితర సంస్థల ఆధ్వర్యంలో చేపట్టిన అభివృద్ధి పనులను నవంబర్ రెండో వారంలోపు పూర్తి చేయాలని నిర్దేశించారు. భద్రతాపరమైన చర్యలు పకడ్బందీగా ఉండాలని, కేంద్ర సంస్థల ప్రతినిధులు, పోలీసులతో సమన్వయం చేసుకోవాలని, ఎలాంటి లోపాలు జరగకుండా జాగ్రత్తగా ఉండాలని సీపీ పేర్కొన్నారు.సమావేశంలో ఇండియన్ నేవీ, పోలీసు, ఎన్.హెచ్.ఎ.ఐ., గెయిల్, హెచ్పీసీఎల్, బీపీసీఎల్ ప్రతినిధులతో పాటు, జిల్లా అధికారులు ఆదిశేషు, లక్ష్మణరావు, ముకుందరావు పాల్గొన్నారు.

## కురసాల సత్యనారాయణకు నివాళులర్పించిన వాసుపల్లి

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



మాజీమంత్రి కురసాల కన్నబాబు తండ్రి కురసాల సత్యనారాయణ ఇటీవల మృతి చెందిన సంగతి తెలిసిందే. కాకినాడ స్వగృహంలో గురువారం జరిగిన పెద్ద కార్యం కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ వైఎస్ఆర్ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ హాజరై కురసాల కన్నబాబును పరామర్శించారు. ముందుగా ఆయన తండ్రి సత్యనారాయణ చిత్రపటానికి పుష్పాలు అర్పించి నివాళులర్పించారు. ఆయన లేని లోటు తీర్చలేనిదని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. ఆయన కుటుంబానికి వాసుపల్లి గణేష్ కుమార్ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. వాసుపల్లి తో పాటు పలువురు వైసిపి సీనియర్ నాయకులు నివాళులర్పించారు.

## గురువులే సమాజ ప్రగతి నిర్దేశకులు

### నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి-85 మంది ఉపాధ్యాయులకు ఘనంగా సత్కారం

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



సమాజ ప్రగతికి గురువులే మార్గ నిర్దేశకులని నగర పోలీస్ కమిషనర్ శంకబ్రత బాగ్చి అన్నారు.. గురువారం ఇక్కడ అల్లిపురంలో జనసేన పార్టీ నాయకులు ,32 వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో 85 మంది ఉపాధ్యాయులను పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గురు శిష్య సంప్రదాయం మానవజాతికి శ్రీరామరక్షగా నిలుస్తుందన్నారు తాను కూడా నాలుగేళ్లు ఉపాధ్యాయ వృత్తి లో కొనసాగడం జరిగింది అన్నారు. కార్యక్రమ నిర్వాహకులు కార్పొరేటర్ కందుల నాగరాజు మాట్లాడుతూ ప్రతి ఏటా కూడా గురుపూజోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం తనకు ఎంతో సంతోషం కలిగిస్తుంది అన్నారు ప్రతి ఒక్కరు కూడా ఉపాధ్యాయులను నిరంతరం గౌరవిస్తూనే ఉండాలి అన్నారు. నేటి ప్రభుత్వంలో విద్యార్థులకు ఎన్నో రకాల సదుపాయాలు కల్పిస్తున్నారన్నారు.. టూ టౌన్ సీఐ ఎర్రమనాయుడు మాట్లాడుతూ విద్యకు ఎల్లలు లేవన్నారు ఇష్టపడి చదువుకుంటే ఎంతో ఉన్న స్థానం అధిరోహించవచ్చునన్నారు. నేటి తరంలో అన్ని విభాగాలకు చెందిన వారు కూడా ఉన్నత విద్యాభ్యాసం సాగించడం అభినందనీయం అన్నారు .సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు డాక్ యార్డ్ కేటీబీ ఆసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ..జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ గురువుల వల్లే భారతదేశం పూర్తిస్థాయిలో అభివృద్ధి పథంలో పయనిస్తుందన్నారు నేటి తరంలో విద్యార్థులకు ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలు అత్యంత ప్రశంసనీయమన్నారు.. నిత్యం తాము ఉపాధ్యాయులను గౌరవించి ,సత్కరిస్తూనే ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో కెఎన్ఆర్ ఫౌండేషన్ డైరెక్టర్లు కందుల బద్రీనాథ్, కేదార్నాథ్ శాలివాహన ,విజయ్ పాల్గొన్నారు

## 87వ వార్డ్ లో వినాయకుని మండపాల వద్ద అన్నసమారాధన

### ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి బోండా జగన్నాధం (జగన్)

ప్రజా భూమి విశాఖ ప్రతినిధి



గాజువాక నియోజకవర్గం 87వ వార్డ్ పరిధిలో వినాయకచవితి సంబరాల్లో భాగంగా ఏర్పాటుచేసిన మండపాలు వద్ద అన్నసమారాధన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బొండా జగన్నాథం జగన్ పాల్గొన్నారు. ముందుగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు ప్రసాదం పంచారు. ఈ కార్యక్రమంలో వార్డు అధ్యక్షులు హాస్పిటల్ కమిటీ చైర్మన్ రాజన్ రాజు.లక్కరాజు సోంబాబు. లక్కరాజు రామారావు. వార్డు మహిళా అధ్యక్షులు భాగ్యలక్ష్మి. మజ్జి దేవిశ్రీ. జనసేన నాయకులు కర్రీ బాబి. బలిరెడ్డి నాగేశ్వరరావు. కర్రీ జగదీష్. మజ్జి సునీల్. రమాదేవి మహిళా మండలి జగన్నాథం. రమాదేవి. రాము తదితరులు పాల్గొనడం జరిగింది.

## వృద్ధాశ్రమంలో అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల




పులివెందుల పట్టణానికి సమీపంలోని యిప్పట్ల గ్రామం వద్ద గల లీలావతి వృద్ధాశ్రమంలో అరవ రామచంద్రా రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన భార్య సుభద్రమ్మ, కుమారులు, కుమార్తెల ఆధ్వర్యంలో ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ దశరధ మిరెడ్డి ఆయన భార్య సోమేశ్వరమ్మ పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి కృషి ప్రతి ఒక్కరికీ గుర్తింపు

### - టిడిపి సీనియర్ నేత రఘునాథ్ రెడ్డి

### - రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు కృషి చేయాలి

ప్రజాభూమి, వేంపల్లె



పార్టీ అభివృద్ధికి, బలోపేతానికి కృషి ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుందని తెలుగుదేశం పార్టీ సీనియర్ నేత, మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ గా నియమితులైన బోరెడ్డి జగన్నాథరెడ్డి ని శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ బిటెక్ రవి సహకారంతో ఆ సంస్థ డైరెక్టర్ పదవికి ఎంపిక చేశారన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి కష్టపడి పనిచేస్తున్న జగన్నాథరెడ్డికీ పదవి రావడం సంతోషకరమన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ కష్టపడి పని చేసి విజయపథంపై నడిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు మహమ్మద్ షబ్బీర్, బాలస్వామిరెడ్డి, వీరభద్ర, శేషారెడ్డి, పివి రమణ, శివకృష్ణారెడ్డి, వేమాకుమార్, తక్కెల షరీఫ్, భాస్కర్, మాబుషరీఫ్, పూల అల్లాబకష్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీలక్ష్మి చెన్నకేశవ స్వామి ఆలయం 7 న గ్రహణకాల మూసివేత

### 8 న సంప్రోక్షణ అనంతరం దర్శన ప్రారంభం ప్రధాన అర్చకులు అప్పన్న చారి వెల్లడి

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని భక్తుల ఇలవేలుపు శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం 2025 సెప్టెంబర్ 7 న ఆదివారం భాద్ర పద శుద్ధ పౌర్ణమి రోజున రాత్రి గం 0956 నిమిషాలకు చంద్రగ్రహణము ఉన్నది. అందువలన ఆదివారము ఉదయం 1100 గంటల నుంచి దేవాలయం నందు దర్శనము నిలిపి వేయబడునని దేవస్థానం కార్యనిర్వహణాధికారి గొలమారి శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటన లో తెలిపారు. తదుపరి రోజు 8న సోమవారం ఉదయం 06 00 గంటల నుంచి దేవాలయం సంప్రోక్షణ కార్యక్రమములు జరిగిన అనంతరము తదుపరి భక్తులకు దర్శనము అనుమతించబడు నన్నారు. యావత్ భక్తులు, పురప్రజలు సహకరించాలని కోరారు.

## ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలి:

### - జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

ప్రజాభూమి,తిరుపతి




ప్రకృతి వ్యవసాయ విస్తరణకు అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు గురవారం సాయంత్రం స్థానిక కల్లెక్టరేట్ సమావేశ మందిరంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రకృతి వ్యవసాయ విస్తరణలో భాగంగా వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రకృతి వ్యవసాయ తోడ్పాటుకు నేషనల్ మిషన్ ఫర్ నేచురల్ ఫామింగ్ (ఎన్ ఎఫ్ ఎన్ ఎం) కింద కొత్త గ్రామాల ఎంపిక చేయడం జరిగింది అని తెలిపారు. జిల్లాలో ఇప్పటివరకు 291 గ్రామం సంఘాలలో ప్రకృతి వ్యవసాయం జరుగుతుండగా ఎన్ ఎఫ్ ఎన్ ఎం క్రింద 726 పంచాయితీలను ఎంపిక చేసామని అన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్న పాత గ్రామాలను మరియు కొత్త గ్రామాలను కలుపుతూ 300 క్లస్టర్స్ గా ఎంపిక అయిందన్నారు. ఈ పంచాయతీలలో ఒక పంచాయితీకి 125 మంది రైతులు 50 హెక్టార్లలో ప్రకృతి వ్యవసాయం చేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకోవడం జరిగిందన్నారు. ప్రకృతి వ్యవసాయం చేస్తున్నటువంటి రైతులతో ప్రకృతి వ్యవసాయ విధానాలు పిఎండిఎస్, ఏటీఎం,ఏ మోడల్స్ పై ముఖాముఖి కార్యక్రమం నిర్వహించడం జరిగింది. పశుసంవర్ధక శాఖలో భాగంగా నవధాన్యాల సాగు (పిఎండిఎస్) వేయడం వల్ల భూమి సారవంతంగా ఏర్పడి ఎక్కువ దిగుబడి వస్తుందని ఈ నవధాన్యాలను కట్ చేసి పశువులకు పశుగ్రాసంగా ఉపయోగించడం వల్ల పశువులలో రోగ నిరోధక శక్తి పెరిగి పశువులు ఆరోగ్యంగా ఉండి పాల ఉత్పత్తి పెరిగి పాలల్లో వెన్న శాతం కూడా పెరుగుతుందని రైతులు కలెక్టర్ కి వివరించడం జరిగింది. జిల్లాలో ప్రకృతి వ్యవసాయాన్ని పెద్ద ఎత్తున ప్రోత్సహించడానికి రసాయన ఎరువుల వాడకం తగ్గించి ప్రతి రైతు ప్రకృతి వ్యవసాయ విధానాలను అవలంబించే విధంగా అందరూ అధికారులు సమన్వయం చేసుకొని ముందుకు తీసుకెళ్లాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్.ప్రసాద్ రావు, డిఆర్డిఏ పిడి శోభన్ బాబు, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథ రామి రెడ్డి, పశుసంవర్ధక శాఖ అధికారి రవి కుమార్, పిడి ఏపీఎంఐపి సతీష్, ప్రకృతి వ్యవసాయ జిల్లా ప్రాజెక్టు మేనేజర్ షణ్ముగం, రైతులు పాల్గొన్నారు.

## ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గ సయ్యద్ సాదిక్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం ఆంధ్రప్రదేశ్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ గా నియమితులైన జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శి సయ్యద్ సాదిక్ నియామకం. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపిన సయ్యద్ సాదిక్

## కమలా హైస్కూల్లో ముందస్తు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు


ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం.లోని స్థానిక కమలా హైస్కూలులో ఈరోజు ఉపాధ్యాయుల దితోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరస్పాండెంట్ శ్రీ.పి. పవనకుమార్ అకడమిక్ డైర క్టర్ పి.సింధుజ, ప్రిన్సిపాల్ డా స్వరూప్ రంజన్ మరియు ఉపాధ్యాయబృందం ఉత్సాహంగా పాల్గొన్నారు. విద్యార్థులందలూ డాసర్వేపల్లి రాధాకృష్ణన్ ఆదర్శమార్గంలో నడవాలని పెద్దలు సూచించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ఉపాధ్యాయులంద రికి ఆటల పోటీలు నిర్వహించారు అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొ ని అలరించారు

## సాయినాధునికి ప్రత్యేక పూజలు: అన్నదాన కార్యక్రమం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణంలోనిపార్నపల్లి రోడ్డు సమీపంలో కొలువై ఉన్న మొట్టమొదటి శిరిడి సాయిబాబా ఆలయంలో గురువారాన్ని పురస్క రించుకుని ప్రత్యేక పూజలు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో భాగంగా ఉదయాస్తమాన స్వామివారికి ఆలయ అర్చకులు మురళి స్వామి పంచామృత అభిషేకం సహస్రనా మార్చన ప్రత్యేక అలంకరణ మంగళహారతులు తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగాఆలయ చైర్మన్ శ్రీరామ సుబ్బయ్య మాట్లాడుతూ ఎంతో పురాతనమైన ప్రసిద్ధిగాంచిన పులివెందులలో మొట్ట మొదట కొలువై ఉన్న శ్రీ శిరిడి సాయిబాబా ఆలయంలో ప్రతి గురువారం భక్తుల సహాయ సహకారాలతో పెద్ద సంఖ్యలో అన్నదాన కార్యక్ర మాలు చేపట్టడం జరుగుతుందని, స్వామివారిపై ఎంతో నమ్మకముతో ఆలయానికి వచ్చి భక్తులు తమ మొక్కులు చెల్లించుకుని పూజలు నిర్వహిం చడం జరుగుతోందని తెలియజేశారు . అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి సేవ సమితి సభ్యులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

ఏలూరు, పశ్చిమగోదావరి 4

శుక్రవారం, 5 సెప్టెంబర్, 2025


## నారా లోకేష్ ను కలిసిన డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

అమరావతిలో రాష్ట్ర విద్య మరియు ఐటి శాఖామంత్రి యువనేత నారా లోకేష్ ను టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి డా. దాసరి శ్యామ్ చంద్ర శేషు కలిశారు ఈసందర్భంగా డిఎస్సి ద్వారా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను ఎలాంటి ఇబ్బందులు లేకుండా భర్తీ చేసి నిరుద్యోగ యువత భవితకు బంగారు బాట వేసినందుకు కృతజ్ఞతలు తెలిపారుఅలాగే ఏలూరు జిల్లా అధ్యక్ష పదవి విషయం తెలియజేశారు కష్టపడ్డ వారికి తప్పకుండా మంచి అవకాశాలు వస్తాయని ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లాలని లోకేష్ తెలిపారు అని త్వరలోనే కమిటీల నియామకం ఉంటుంది అని శేషు తెలిపారులోకేష్ ను కలిసిన వారిలో చింతలపూడి మండల ప్రధానకార్యదర్శి కొండ్రు దేవా శ్రీనివాసపురం సొసైటీ డైరెక్టర్ తాళ్లూరి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## పారిశుధ్య కార్మికుల గౌరవాన్ని మెరుగుపరచడానికి నమస్తే ప్రోగ్రాం అవగాహన సదస్సు

### మున్సిపల్ కమిషనర్ కే వెంకటరమణ ఆధ్వర్యంలో నజమస్తే ప్రోగ్రాం



ప్రజాభూమి జంగారెడ్డిగూడెం

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన నమస్తే ప్రోగ్రాం అంటే భారత ప్రభుత్వం యొక్క నేషనల్ యాక్షన్ ఫర్ మెకనైజ్డ్ శానిటేషన్ ఎకోసిస్టమ్ నమస్తే పథకం అని అర్థం ఇది పారిశుద్ధ్య కార్మికుల భద్రత మరియు గౌరవాన్ని మెరుగుపరచడానికి రూపొందించబడింది నమస్తే ప్రోగ్రాం కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కమిషనర్ కే వెంకటరమణ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో మీటింగు ఏర్పాటు చేయడం జరిగింది ఈ నమస్తే కార్యక్రమం ముఖ్య ఉద్దేశం పట్టణంలో వేస్ట్ పికర్స్ చెత్త కుప్పల్లో రోడ్ల పక్కన మరియు ఇతర ప్రాంతాల్లో కొంతమంది జీవన ఉపాధి కోసం ప్లాస్టిక్ బాటిల్స్ ఇనుప వస్తువులను మరియు ప్లాస్టిక్ వస్తువులను సేకరించి వాళ్ల జీవన ఉపాధి కోసం స్క్రాప్ షాపుల వద్దకు వెళ్లి అమ్మడం జరుగుతుంది అలాగే రాగ్ పికర్స్ వీరు వీధుల్లో రోడ్డు పక్కన మరియు ఇతర ప్రాంతాల్లో బట్టలు గోనెలు వంటి వ్యర్థాలను సేకరించి స్క్రాప్ కొట్టులకి అమ్మి జీవనోపాధి కొనసాగిస్తుంటారువీరి కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇలా జీవనాన్ని కొనసాగించిన కార్మికులను సురక్షితమైన భద్రత కొరకు మరియు వెనకబడి ఉన్న వర్గాల నుండి వచ్చిన చాలామంది పారిశుద్ధ్య కార్మికులకు మేలు చేయడం అనేది ఈ పథకం యొక్క ముఖ్య లక్ష్యంఈ పథకం సామాజిక న్యాయం సాధికారిత మంత్రిత్వ శాఖ ద్వారా అమల చేయబడుతుందికావున మున్సిపల్ కమిషనర్ అ ఇన్స్పెక్టర్ సెక్రటరీ మేస్త్రీలకు రోడ్లపై చెత్త కుప్పల్లో మరియు ఇతర ప్రాంతాల్లో ఏరుకొని వచ్చినా వేస్ట్ పీకర్స్ మరియు రాగ్ పిక్చర్స్ కార్మికుల బయోడేటా సేకరించి వారి పేరు మరియు అడ్రస్ మున్సిపల్ కార్యాలయంలో పేరు నమోదు చేసుకోవాల్సిందిగా చెప్పడం జరిగింది సర్కిల్స్ లో గల స్క్రాప్ యజమానులతో తప్పకుండా మీటింగ్స్ పెట్టుకుని వారిని గుర్తించి నమోదు చేయించవలసిందిగా ఆదేశించారు

## రైతులకు మాట ఇచ్చిన ప్రకారం యర్రబల్లె చెరువుకు నీరు

## జడ్పీటిసి ఉప ఎన్నికల్లో రైతులకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నపార్టీ టిడిపి పార్టీ : బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల

జడ్పీటీసీ ఉప ఎన్నికల సమయంలో నల్లపురెడ్డి పల్లి గ్రామ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టి, కదిరి పట్నం నుంచి హంద్రీ-నీవా సుజల స్రవంతి కాలువల ద్వారా ఎర్రబల్లి చెరువుకు నీరు గురువారం కదిరి ఎమ్మెల్యే కందికుంట ప్రసాదు, కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డి, పులివెందుల టిడిపి ఇన్చార్జి బీటెక్ రవి, తుంగభద్ర హై లెవెల్ కమిటీ చైర్మన్, మా రెడ్డి జోగిరెడ్డి, యువ నాయకుడు విజయ్ కుమార్ రెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, మాజీ పట్టణ అధ్యక్షుడు బ్రాహ్మణ పల్లె వెంకటరామిరెడ్డి, విశ్వనాథ్ రెడ్డి, ఆల్ కమిటీ డైరెక్టర్ మహబూబ్ బాషా లు నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ఈ నీటితో తాగునీటి సమస్య తీరడమే కాకుండా, రైతులు సాగు నీటికి ఇబ్బంది పడకుండా పంటలు వేసుకునే అవకాశం లభించింది అన్నారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ఎన్నికల ప్రచారానికి వెళ్ళినప్పుడు బోర్లలో నీళ్లు అడుగంటి పోయాయని, ఇక్కడున్న నాయకుడు ఎవరు మమ్మల్ని పట్టించుకోలేదని, మా దృష్టికి తేవడం జరిగిందన్నారు. జడ్పిటిసి ఉప ఎన్నికల్లో మేము గెలుస్తానే ఎర్రబెల్లి చెరువుకు నీరు తెప్పిస్తామని రైతులకు మాట ఇవ్వడం జరిగిందన్నారు. ఈరోజు వారికి ఇచ్చిన మాట ప్రకారం ఎర్రబల చెరువుకు నాయకుల సహకారంతో నీటిని తీసుకురావడం జరిగిందన్నారు. దీంతో బోర్లలో భూగర్భ జలాలు పెరిగి రైతులు బోర్లు వేసుకోవాల్సిన అవసరం లేకుండా పోతుందన్నారు. ప్రజల మాపాయి నమ్మకంతో ఓట్లు వేసినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఈరోజు నీళ్లు వదలడం జరిగిందన్నారు. 4,5 రోజుల్లో యర్రబల్లె చెరువు నిండుతుందన్నారు. ఈనీరు వస్తే పంటలు పుష్కలంగా పండుతాయి అని ఆయన అన్నారు. యర్రబల్లె చెరువుకు భవిష్యత్తులో కూడా నీళ్లు తగ్గకుండా చూస్తామన్నారు. దీంతో రైతుల కళ్ళల్లో ఆనందం కనిపిస్తుందన్నారు. అంతకుముందుగా కాలువ వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి చీర, సారే, కుంకుమ పసుపు గంగమ్మకు వదిలారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రంలో యూరియా కొరతను వెంటనే తీర్చాలి

### -తమిర్చి బ్రహ్మయ్య, రాష్ట్ర ప్రచార కార్యదర్శి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ



ప్రజా భూమి కొయ్యలగూడెం:

వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రచార విభాగం కార్యదర్శి తమిర్చి బ్రహ్మయ్య గురువారం నాడు తమ నివాసం వద్ద మీడియా సమావేశం నిర్వహించరు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో యూరియా కొరతతో రైతులు రోడ్లెక్కి నానా అగపాట్లు పడాల్సిన పరిస్థితి కూటమి ప్రభుత్వం తీసుకొచ్చిందని,ఈ విధంగా జరగడం రాష్ట్ర చరిత్రలో ఇదే మొదటిసారి అనిఆ ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందని ,ఆంధ్ర రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సైతం రాష్ట్రములో యూరియా కొరత అయితే ఏమీ లేదు,అయిన యూరియా ఎక్కువ వాడితే క్యాన్సర్ వస్తుందని,అందుకే ఈ సంవత్సర కాలంలో నాలుగు లక్షల మెట్రిక్ టన్నుల ఎరువులను తగ్గించామని, ఎక్కువగా వరి పండిస్తే కొనేవారు ఉండరని అందులో భాగంగానే ఈ విధంగా రాష్ట్ర ప్రభుత్వం చేబుతుందని స్వయంగా ముఖ్యమంత్రి అనడం, యూరియా కొరత ఎక్కువగా ఉందని ప్రతిపక్షాలు ఆరోపిస్తుందని చంద్రబాబు అనడమే కాకుండా ఇది ముమ్మాటికి ప్రతిపక్షాల కుట్ర మాత్రమే అని అనడం చాలా హాస్యాస్పదమని,యూరియా కోసం రైతులు రోడ్డెక్కిన చరిత్ర రాష్ట్రంలో ఎన్నడూ లేకపోయినా రైతుల చర్య వలన అరకోరా వచ్చిన యూరియాను అధికారపక్షం పక్కదోవ పట్టిస్తున్నారని అలా ప్రక్కదోవ పట్టిస్తున్న యూరియాను ఈరోజు రైతులే విజిలెన్స్ అధికారులుగా అవతారం ఎత్తి నిలుపుదల చేస్తే దిక్కుతోచని స్థితిలో ఆ యూరియాను నిలుపుదల చేసిన రైతులకు ఒక్కొక్కరికి అరబస్తా చెప్పు నా కేటాయిస్తున్నారని,అది కూడా పూర్తిగా అందరికీ అందడం లేదని రైతులు వాపోతున్నారని ప్రభుత్వం పై ఆయన మండి పడ్డారు. వ్యవసాయం,ఎరువులపై రైతులకు అవగాహన కల్పించడమే కాకుండా వారి సమస్యలకు పరిష్కారం చూపాలని లేనిపక్షంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించేందుకు సిద్ధమని ఆయన హెచ్చరించడం జరిగినది. ఈ కార్యక్రమంలో రైతులు,దాసరి గంగరాజు,ఏడిదల ఏసురత్నం,రేలంగి గంగరాజు,యడ్లపల్లి రామయ్య,ఏలేటి రాజు,తమిర్చి శ్రీను,తమిర్చి చిన వెంకయ్య,తమిర్చి సురేష్,యడ్లపల్లి శ్రీను,ప్రత్తిపాటి వెంకటేష్,ఏలేటి ప్రసాద్,తమిర్చి సురేష్,తమిర్చి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు

## బిసి విద్యార్థులకు వసతి గృహా సదుపాయం కల్పించాలి

### -ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు డి.శివ కుమార్



ప్రజా భూమి కొయ్యలగూడెం:

ఏజెన్సీ ముఖద్వారం అయినా కొయ్యలగూడెం పట్టణ బీసీ వసతి గృహాల విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఏఐఎస్ఎఫ్ ఏలూరు జిల్లా అధ్యక్షులు డి. శివకుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బీసీ విద్యార్థులు వసతి గృహం లేక అద్దులు కట్టుకుంటూ రుములు తీసుకుని విద్యను అభ్యసిస్తున్నారని,కొంతమంది విద్యను అభ్యసించడానికి వసతి గృహాలు లేక రూములకు అద్దెలు చెల్లించడానికి డబ్బులు లేక విద్యను మధ్యలోనే వదిలేస్తున్నారని తెలిపారు. పరింపుడి గ్రామంలో బీసీ వసతి గృహం ఉన్నప్పటికీ మరమ్మత్తులకు గురికావడంతో విద్యార్థులు రాక వసతి గృహాన్ని కొనసాగించలేక మూసి వేస్తున్నారని, ప్రభుత్వం వసతి గృహాలకు మరమ్మత్తులు చేపట్టాలని బీసీ వెల్ఫేర్ అధికారి కూడా స్పందించి తక్షణమే వసతి గృహాలకు పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని అన్నారు. ఏఐఎస్ఎఫ్ జిల్లా ట్రెజరర్ ఎం.క్రాంతి కుమార్ మాట్లాడుతూ బీసీ వసతి గృహాలపై ప్రభుత్వ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని వసతి గృహాలు మరమ్మత్తులు చేసి అన్ని సౌకర్యాలు కల్పించాలని ఆవేదన వ్యక్తం చేశారు. సిపిఐ పార్టీ మండల కార్యదర్శి తాడిగడప ఆంజనేయరాజు మాట్లాడుతూ బీసీ వసతి గృహం కొయ్యలగూడెం నుండి బుట్టాయిగూడెం మండలానికి తరలించడంలో పోలవరం శాసనసభ్యులు విద్యార్థులకు చాలా అన్యాయం చేసినట్టు ఉందని అన్నారు. పాత పరింపూడి గ్రామంలో ఉన్న బీసీ బాలుర వసతి గృహం అన్యాక్రాంతానికి గురవుతుందని, సుమారు మూడు ఎకరాల విస్తీర్ణం వరకు ఉన్న వసతి గృహ స్థలం అన్యాక్రాంత అయిపోతుందని, సంబంధిత అధికారులు ప్రభుత్వం స్పందించి బాలుర వసతి గృహాలను కొయ్యలగూడెం నుండి వేరే ఊరికి తరలి వెళ్లకుండా నిలుపుదల చేసి విద్యార్థుల భవిష్యత్తుకు పునాదులు వేయవలసిందిగా కోరుతున్నామని, లేనిపక్షంలో సిపిఐ,ఏఐఎస్ఎఫ్, ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టడానికి కూడా వెనకడుగు వేయమని ఆంజనేయరాజు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## రాజకీయాలకు అతీతంగా రైతులను ఆదుకోవాలి: మాజీమంత్రి శ్రీరంగనాథరాజు

### ఎరువుల కొరతను వైసీపీ కార్యకర్తలే సృష్టిస్తున్నారనడం విడ్డూరం



పోడూరు, ప్రజాభూమి ప్రతినిధి

రాజకీయాలకు అతీతంగా రైతులని మాజీమంత్రి, పిఐసి సభ్యులు చెరుకువాడ శ్రీరంగనాథరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పోడూరు మండలం తూర్పు పాలెం పార్టీ కార్యాలయంలో గురువారం పార్టీ శ్రేణులు నాయకులు, కార్యకర్తలతో కలిసి రైతు పథకాలు, యూరియా కొరతపై పాతికేయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి శ్రీ రంగనాథరాజు మాట్లాడుతూ ఆచంట నియోజవర్గం అంటేనే వరి, కొబ్బరి, కూరగాయల పంటలకు నెలవు అన్నారు. , కేవలం వైసీపీ కార్యకర్తలే కొరతను సృష్టిస్తున్నారని ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పడం విడ్డూరమని విమర్శించారు. పెనుమంట్ర మండలంలో డీసీఎంఎస్ గోదాము నుండి రైతులకు అవసరమైన యూరియాను మళ్లించారని ఆరోపించారు. నియోజకవర్గంలో అంతా చిన్న, సన్నకారు, కౌలు రైతులే అధికమని ఇబ్బందులు పడుతున్న రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆచంట నియోజకవర్గంలోని ఆచంట, పెనుగొండ మండలాల్లో నారుమళ్ళకు నీరు ఎండిపోయిన దుస్థితి నెలకొంది అన్నారు. ఇరిగేషన్ మంత్రి నియోజకవర్గంలోనే డ్రైయిన్ల వల్ల ముంపు, నీటి ఎద్దడి వల్ల నారుమళ్లు ఎండి రైతులు ఇబ్బంది చెందారన్నారు. ఈ నెల 9న రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు జిల్లాల వారీగా ఆర్డిఓ కార్యాలయాల వద్ద రిప్రజెంటేషన్లు సమర్పించేందుకు జరుగబోయే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని, రైతులు, నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని శ్రీరంగనాథరాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్లు జక్కం చెట్టి చంటి, గూడూరి దేవేంద్రుడు, నల్లిమిల్లి బాబిరెడ్డి, కర్రి వెంకటనారాయణ రెడ్డి (వాసు),కర్రీ వేణుబాబు, సర్పంచులు సుంకర సీతారాం, బుర్ర రవికుమార్, ఇళ్ల లక్ష్మి చంద్రిక, గుబ్బల ఉషారాణి, జక్కం శెట్టి శ్రీరాములు, పార్టీ నాయకులు కోట వెంకటేశ్వరరావు, దంపన బోయిన బాబురావు, పోతుమూడి రామచంద్రరావు, చిటికెన బాబి, చింతపల్లి గురు ప్రసాద్, పులిదిండి వెంకటేశ్వర్లు, గుబ్బల వీరబ్రహ్మం, గుడాల చంటి, వీధి ప్రవీణ్, భూపతి రాజు శ్రీనివాస్ రాజు, దొంగ దుర్గాప్రసాద్, కీర్తి తాతాజీ, పడాల అబ్బు, కుక్కల సూరిబాబు, గణేశుల సుబ్బారావు, ముత్యాల నాగేశ్వరరావు, పెచ్చేటి సత్యనారాయణ, కుక్కల కిరణ్, దొమ్మేటి రాంబాబు, వాళ్ల రాజారావు, రావి నాగరాజు, రావి రత్నకుమార్, కొవ్వూరి చిన్న రెడ్డి, నారిన బాబులు, ఏనుగుపల్లి వరప్రసాద్, గొట్టుముక్కల ఏసురత్నం, మేడిచర్ల పండు తదితరులు పాల్గొన్నారు.

## నిరాశ్రయ కుటుంబనికి ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు పరామర్శ



ప్రజా భూమి కొయ్యలగూడెం

మండలంలోని రాజవరం గ్రామం నందు తోటసాని సత్యనారాయణ భవానీల పెంకుటిల్లు ప్రమాదవశాత్తు గ్యాస్ లీకై దగ్ధమైంది దీనిపై రాజవరం సీనియర్ నాయకులు కోన కుమార్ ఆ కుటుంబాన్ని పరామర్శించి కొంత ఆర్థిక సహాయం అందించడమే కాకుండా వెంటనే శాసనసభ్యులు దృష్టికి తీసుకు వెళ్లడంతో ఆయన ఇచ్చిన మాట ప్రకారం గురువారం ఆ కుటుంబాన్ని కలిసి వారికి ధైర్యం నింపడమే కాకుండా నిత్యవసర సరుకులు బట్టలు,బీరువా,మంచాలు కుటుంబనికి గృహ సంబంధిత సామాగ్రిని అందజేశారు. ఈ సందర్భంగా శాసనసభ్యులు మాట్లాడుతూ ప్రమాదవశాత్తు జరిగిన ఈ ప్రమాదంలో ఎలాంటి ప్రాణ నష్టం జరగనందుకు ఎంత అదృష్టంగా భావిస్తున్నామని అదేవిధంగా ఈ కుటుంబానికి జనసేన మరియు కూటమి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ప్రభుత్వం నుంచి నష్టపోయిన కుటుంబానికి అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు

## గీతా మందిరం వినాయకుని లడ్డూలు వేలం



ప్రజాభూమి, బుట్టాయగూడెం.

రెడ్డి గణపవరంలో గీతమందిరం వద్ద ఏర్పాటు చేసిన వరసిద్ధి వినాయక స్వామి మండపంలో స్వామివారి రెండు లడ్డూలకు వేలం జరిపించారు. మందిరం ఆవరణలో గురువారం జరిగిన ఈ వేలం పాటలో 15కేజీల లడ్డును రెడ్డి గణపవరంకు చెందిన ఇళ్ల నాగేంద్ర 16,300 రూపాయలకు దక్కించుకున్నారని ఉత్సవ నిర్వాహకులు తెలిపారు. స్వామివారికి నైవేద్యంగా సమర్పించిన 10 కేజీల రెండవ లడ్డును కరెడ్లగూడెంకు చెందిన మధ్యాహ్నపు రామచంద్రరావు 8300 రూపాయలుకి సొంతం చేసుకున్నారని కమిటీ సభ్యులు తెలిపారు. పురవీధులలో స్వామివారి ఊరేగింపు నిర్వహించారు. స్వామివారి సన్నిధిలో భక్తులకు అన్న సమారాధన జరిపించారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి



ప్రజా భూమి జంగారెడ్డిగూడెం

పంగిడిగూడెం రోడ్డులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో వృద్ధుడు మృతి చెందాడు స్థానికుల వివరాల మేరకు రహదారిపై ఓ లారీ వృద్ధుడిని ఢీకొట్టింది ఈ ఘటనలో అతను టైర్ల కింద పడి అక్కడికక్కడే చనిపోయాడు అని సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని మృతుడి వివరాలు సేకరిస్తున్నారు ప్రమాదం జరిగిన తీరు మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది మృతుడు తిరుమలపురం గ్రామానికి చెందిన మనేల్లి రామయ్యా 60గా గుర్తింపు పోస్ట్ మార్టం నిమిత్తం ప్రాంతీయ ఆసుపత్రికి తరలింపు

## బద్వేల్ వ్యావసాయ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నాగిశెట్టి సుప్రజ



ప్రజాభూమి పోరుమామిళ్ల :

బద్వేల్ మార్కెట్ యార్డ్ చైర్మన్ గా నాగిశెట్టి సుప్రజ నియమించినట్లు సుప్రజ భర్త నాగేంద్ర పేర్కొన్నారు. నాగేంద్ర పోరుమామిళ్ల బిజెపి మండల అధ్యక్షులుగా వ్యవహరిస్తున్నారు. ఈయన సొంత ఊరు పోరుమామిళ్ల మండలం టేకూరు ప్రస్తుతం పోరుమామిళ్ల రెడ్డినగర్ లో నివసిస్తున్నారు. నాగిశెట్టి సుప్రజ బీఎస్సీ బిఇడి చదివినట్టు తెలిపారు. బిజెపి క్రియాశీలక నాయకురాలు గా ఉన్నారు. బిజెపి పార్టీ కోసం అహర్నిశలు కష్టపడినందుకు ఈ ఫలితం దక్కిందన్నారు. ఈ సందర్భంగా సుప్రజ మాట్లాడుతూ బిజెపి రాష్ట్ర నాయకులకు జిల్లా నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఇస్లామిక్ ఇయర్ ప్రత్యేక సంచిక ముద్రించడం అభినందనీయం

### - ఆప్ కి ఆవాజ్ కమిటీకి అభినందనలు

### - మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాష

ప్రజాభూమి, వేంపల్లె

దేశంలో, రాష్ట్రంలో ఐక్యతను చాటి చెప్పే విధంగా ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ ఇస్లామిక్ ఇయర్ ప్రత్యేక సంచికను ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కమిటీ ముద్రించడం సంతోషకరమని మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్. ఎస్ఎఫ్ బాష పేర్కొన్నారు. గురువారం స్థానిక పట్టణంలోని డాక్టర్. ఎస్ఎఫ్ బాష ఆసుపత్రిలో ఆప్ కి ఆవాజ్ కమిటీ ముద్రించిన ఇస్లామిక్ ఇయర్ ప్రత్యేక సంచికను మైనారిటీ నేతలతో కలిసి మాజీ జడ్పీటీసీ సభ్యుడు డాక్టర్ ఎస్ఎఫ్ బాష అవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇస్లామిక్ ఇయర్ ప్రత్యేక సంచిక ఐక్యతను చాటి చెప్పే విధంగా మేధావులతో వ్యాసాలు రాయించడం జరిగిందని చెప్పారు. ప్రస్తుతం దేశంలో జరుగుతున్నటువంటి పరిణామాలను తెలుసుకొనేందుకు ఇస్లామిక్ ఇయర్ ప్రత్యేక సంచిక ఉపయోగ పడుతుందని చెప్పారు. అనంతరం ఆప్ కి ఆవాజ్ రాష్ట్ర కార్యదర్శి మగ్బుల్ బాష మాట్లాడుతూ ఇటీవల కొన్ని ప్రాంతాలలో ముస్లింల పైన, మైనార్టీ వర్గాల పైన, దళితులపైన అనేక రకాల దాడులు జరుగుతున్నాయని చెప్పారు. భారతదేశంలో ఉన్న ప్రతి ఒక్కరూ భారతదేశం పౌరులని ఇది లౌకిక ప్రజాస్వామ్య దేశమని సర్వ మతాలకు ఆధిపత్యం వహిస్తున్న దేశమని ఆయన వివరించారు. ఈ దేశ ఐక్యత కోసం ఎంతోమంది తన కులాలు, మతాలను పక్కనపెట్టి ప్రాణ త్యాగం చేశారని, అలాంటి మహానుభావులు గల దేశమని విశ్లేషించారు. అనుభవజ్ఞులైన మేధావులచే ప్రస్తుత పరిణామాలపై, భవిష్యత్తులో జరిగే విధానాలపై పుస్తక రూపంలో ముద్రించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఆప్ కి ఆవాజ్ జిల్లా గౌరవ సలహాదారులు డాక్టర్ కరిముల్లా, మటన్ బాబా, గఫార్, మస్తాన్, సాదిక్ వలి తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాభూమి

## కాకినాడ, కోనసీమ 5

శుక్రవారం, 5 సెప్టెంబర్, 2025


## ఏ ఐ ఎఫ్ టి యు మాజీ జిల్లా నాయకులు కరకాని సత్యనారాయణ మృతికి కర్నాకుల నివాళి




ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

అఖిల భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఏ ఐ ఎఫ్ టి యు) మాజీ జిల్లా నాయకులు కరకాని సత్యనారాయణ నిన్న రాత్రి అనారోగ్యం కారణంగా మరణించడం జరిగింది. ఈ సందర్భంగా ఏలేశ్వరంలో ఆయన ఇంటి వద్ద ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ ఏలేశ్వరం, తదితర గ్రామాలలో ఉన్న క్వారి, క్రషర్ కార్మికుల కోసం, వారి హక్కుల కోసం ఎంతో పోరాటం చేశారని ఆయన తెలిపారు. ఇలాంటి కామ్రేడ్ ను కోల్పోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎఫ్టియు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి కుంచె అంజిబాబు, పి డి ఎస్ యు (విజృంభణ) రాష్ట్ర కార్యదర్శి కె. సతీష్, వెంకటేష్, బంధుమిత్రులు పాల్గొన్నారు.

## ఊపందుకున్న గణేష్ విగ్రహాల నిమజ్జన కార్యక్రమాలు





ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం యర్రవరం గ్రామములో గణేష్ విగ్రహాల ఊరేగింపుతో గ్రామమంతా సందడి వాతావరణం నెలకొంది. మహిళలు యువకులు, చిన్నారులు వయసుతో సంబంధం లేకుండా గణేష్ నిమజ్జన కార్యక్రమంలో గురువారం పాల్గొన్నారు. జై బోలో గణేష్ మహరాజ్ కి జై అంటూ నినాదాలు చేస్తూ నృత్యాలు చేశారు. సుమారు నాలుగు గణేశ్ మండపాలలోని విగ్రహాలను గురువారం నిమజ్జనం తలపెట్టడంతో గ్రామమంతా ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంది. గ్రామంలో భక్తులు విగ్రహాలను పూజిస్తూ ఊరేగింపు గా ముందుకు సాగారు గ్రామ పురవీధుల్లో ఊరేగింపుగా ఈ నిమజ్జన కార్యక్రమాలు కొనసాగాయి.

## స్మార్ట్ కార్డులను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలి

### మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన్ రావు

ప్రజా భూమి గండేపల్లి.



ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్మార్ట్ కార్డులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహనరావు తెలిపారు. గురువారం మండల కేంద్రమైన గండేపల్లి లో పంచాయతీ కార్యాలయం వద్ద లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మోహన్ రావు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం సూపర్ సిక్స్ విధానాన్ని ఎలక్షన్ ముందు వాగ్దానం చేసిందని గడిచిన 14 నెలలోనే సూపర్ సిక్స్ లో 5 అమలు చేసిందని ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని అభివృద్ధి దశగా పరుగులు పెట్టిస్తున్నారన్నారు. అయితే ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు బొల్లం రెడ్డి రామకృష్ణ మాట్లాడుతూ గ్రామానికి కొన్ని అవసరాలు ఉన్నాయని అవి శివాలయం ఎదురుగా ఉన్న చెరువును అభివృద్ధి చెయ్యాలని, మండల కేంద్రమైన గ్రామాన్ని ఐదు గ్రామాలు ఆనుకుని ఉన్నాయని కాబట్టి ఇక్కడ ఆర్టీసీ ఎక్స్ప్రెస్ సర్వీసులకు రిక్వెస్ట్ స్టాపు ఏర్పాటు చేయాలని కోరారు. వీటిని స్థానిక ఎమ్మెల్యే గారి దృష్టిలో పెట్టి వెంటనే తీర్చేందుకు సహాయ పడాలని కోరారు. అనంతరం లబ్ధిదారులకు స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు ఎలమాటి కాశి, ఇప్పర్ల బాబి, రెడ్డి సుబ్బారావు, వెంపాటి రాజు, పైలా వెంకన్న, తాసిల్దార్ శ్రీనివాస్, ఎండిఓ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ముదునూరి మురళీకృష్ణంరాజుపై మండిపడ్డ ప్రత్తిపాడు నియోజకవర్గ టిడిపి నాయకులు

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ప్రత్తిపాడు నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా, రాజన్న ఆశయాలే లక్ష్యంగా పని చేస్తున్న ఎమ్మెల్యే సత్యప్రభ రాజా పై అసత్య విమర్శలు చేస్తే ఊరుకోబోమని వైసిపి నాయకుడు ముదునూరి మురళీ కృష్ణంరాజు ని ఉద్దేశిస్తూ ప్రత్తిపాడు నియోజకవర్గ టీడీపీ శ్రేణులు గురువారం హెచ్చరించారు. కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరంలో స్థానిక టిడిపి నాయకుడు బొల్లు కొండబాబు నివాసంలో టిడిపి శనాయకులు సమావేశమై మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా టిడిపి శ్రేణులు కొమ్ముల కన్నబాబు, వెన్నా శివ, పర్వత సురేష్, బొల్లు కొండబాబు, దాట్ల అప్పన్నబాబు, అమరాది వెంకటరావు, సత్యంశెట్టి సీతబాబు మాట్లాడుతూ వ్యక్తిగత విషయాలను రాజకీయ స్వలాభాలకు వాడుకోవద్దని ముదునూరిపై ఫైరయ్యారు. ఏ నిముషంలో ఏ పార్టీలో ఉంటావో తెలియని నువ్వు కూటమి ప్రభుత్వంపై, మా ఎమ్మెల్యేపై విమర్శలా చేయడమా అంటూ దుయ్యబట్టారు. మా ఎమ్మెల్యే సత్యప్రభపై, కూటమి ప్రభుత్వంపై అవ్వాకులు చవ్వాకులు మాట్లాడితే చూస్తూ ఊరుకోబమని హెచ్చరించారు. రాజకీయ లబ్ది కోసం లేని పోని విమర్శలు చేస్తే సహించేది లేదన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు జ్యోతుల పెదబాబు, బొదిరెడ్డి గోపి, బొల్లు వెంకటేశ్వరరావు, వెలుగుల నాని తదితరులు పాల్గొన్నారు.

## మురళీ కృష్ణంరాజును ఫోన్లో పరామర్శించిన మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్

ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



వైసిపి నరసాపురం పార్లమెంట్ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణంరాజు తండ్రి ముదునూరి రామరాజు పై ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్ లో కూటమి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసు పై మురళీ కృష్ణంరాజును మాజీ ముఖ్యమంత్రి వైసీపీ రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్ ఫోన్ చేసి గురువారం పరామర్శించారు. మురళీ కృష్ణంరాజు తో వైఎస్ జగన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం పెట్టిన తప్పుడు కేసును తీవ్రంగా ఖండిస్తున్నామని పార్టీ అండగా ఉంటుందని ధైర్యంగా ఉండాలని భరోసా కల్పించారు. 86 ఏళ్ల వయసు ఉన్న వ్యక్తి పై తప్పుడు కేసు పెట్టడం పై వైయస్ జగన్ విచారం వ్యక్తం చేశారు. ఇటువంటి సంస్కృతిని ఎప్పుడూ చూడలేదన్నారు. మురళీ కృష్ణంరాజు వైఎస్ జగన్ కు నా తండ్రి కేసు విషయంలో ఫోన్ చేసి అండగా ఉంటానన్నందుకు ఆయనకి కృతజ్ఞతలు తెలిపారు.

## కుంగిన రోడ్డు వల్ల ఇబ్బందులు పడుతున్న గిరిజనులు

### - ఆ రోడ్డు ఒక్కటే మార్గం -మరో మార్గం లేక తప్పని కష్టాలు.

ప్రజాభూమి, వి.ఆర్.పురం.





మండలంలోని పర్యాటకులు పాపికొండల పర్యటనకు వెళ్లాలన్న, రావాలన్న, మారుమూల కొండ ప్రాంతాల్లో నివసిస్తున్న ములకపల్లి, కోటారుగోమ్ము, ఇప్పూరూ, పోచవరం, కొల్లూరు, గోందూరు నాటు పడవ లపై ప్రయాణం చేసే గ్రామాల గిరిజనులు సైతం మండల కేంద్రమునకు రాకపోకలు కొనసాగించాలన్న ఆ... రోడ్డు ఒక్కటే మార్గం. అలాంటిది ఇప్పుడు రెండు తెలుగు రాష్టాలలో ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురవటంతో ఆ ప్రాంతాలలో వరదలు సంబవించటం తో గ్రామాలలో ఉన్నా చూట్టు ప్రక్కల రోడ్డు మార్గాలు వరద నీటితో కొట్టుకొని పోయి, గుంతలు ఏర్పాడి మరింత అధ్వానంగా తయారు అయ్యాయి. దీని వలన మండలంలోని మారుమూల ప్రాంతాలలో నివాసించే కొండరెడ్ల గిరిజనులు, నిత్యావసరల నిమిత్తం, విద్య, వైద్యం నిమిత్తం రోజు మండల కేంద్రం అయిన వి ఆర్ పురం గ్రామం రావలసిన అవసరం ఎంతైనా ఉందని, ఆ మార్గం అధ్వానంగా తయారవడంతో గిరిజన ప్రజలు ఆ మార్గం గుండా ప్రయాణం చేయాలంటే నానా అవస్తలు పడుతూ ప్రయాణం చేస్తున్నారు. అదే మార్గం గుండా రోజు ప్రయాణం చేసే ఆటో, మ్యాజిక్ వాహనదారులు కూడా భయాందోళన చెందుతూ, తప్పక ప్రయాణం చేస్తున్నారు. అధికారులు ఈ విషయం గమనించి, దృష్టిసారించి, ఉన్నత అధికారులు మరియు ప్రభుత్వం దృష్టికి తీసుకొని వెళ్లి సమస్యను పరిష్కరించాలని మారుమూల గిరిజన ప్రజలు కోరుతున్నారు.

## భాష్యంలో ఘనంగా ఉపాధ్యాయ దినోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో స్థానిక వైయస్సార్ గార్డెన్స్ భాష్యం స్కూల్ పిఠాపురం నందు గురువారం నాడు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు తమ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులకు పాదపూజ నిర్వహించి వారిని ఘనంగా సత్కరించి వారిచే ఆశీర్వచనాలు పొందారు పాఠశాల ప్రిన్సిపాల్ పోలుపర్తి వేణు మాట్లాడుతూ ప్రతి సంవత్సరము తమ పాఠశాలలో ఉపాధ్యాయ దినోత్సవం అత్యంత ఘనంగా నిర్వహిస్తామని సర్వేపల్లి రాధాకృష్ణన్ జన్మదినాన్ని పురస్కరించుకొని ఈ ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకుంటామనిసర్వేపల్లి రాధాకృష్ణన్ గొప్పతనాన్ని విద్యార్థిని విద్యార్థులకు వివరించారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు శ్రీ సర్వేపల్లి రాధాకృష్ణ వేషధారణలో వచ్చి అందరిని అలరించారు పాఠశాల హెచ్ఎం శ్రీమతి అరుణ మాట్లాడుతూ తల్లి, తండ్రి తర్వాత గొప్ప స్థానం ఉపాధ్యాయులకే సొంతమని వారిని సత్కరించుకోవడం మన కర్తవ్యం అని ఉపాధ్యాయుల యొక్క గొప్పతనాన్ని విద్యార్థినీ విద్యార్థులకు వివరించారు భాష్యం సంస్థల చైర్మన్ భాష్యం రామకృష్ణ వైస్ చైర్మన్ హనుమంతరావు పాఠశాల జోనల్ ఇంచార్జి గోవింద రాజు ఉపాధ్యాయని ఉపాధ్యాయులందరకు ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు

## టీచర్ డే సందర్భంగా నూతన వస్త్రాలు బహుకరణ

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురంలో ఆర్ ఆర్ బి హెచ్ ప్రాథమిక ఉన్నంత పాఠశాలలో ఈరోజు జనసేన పార్టీ అధ్యక్షులువి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ జనసేన పార్టీ కార్యాలయం నుండి వచ్చిన ప్రతినిధులు టీచర్ డే సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయులనుకు నూతన వస్త్రాలతో ఇచ్చి సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖాధికారి శ్యామ్ బాబు మాట్లాడుతూ మన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొన్నివేల పవన్ కళ్యాణ్ మంచి మనసుతో ఈ టీచర్స్ డే సందర్భంగా పిఠాపురం నియోజకవర్గం లో ప్రభుత్వ పాఠశాలలు గవర్నమెంట్ స్కూల్ లో ఉన్న ఉపాధ్యాయులు అందరికీ నూతన వస్త్రాలు ఇచ్చి, ఆయన మంచి మనసుని చాటుకున్నారని అన్నారు. స్కూల్ ప్రధానోపాధ్యాయులు వి ఏ వి రామకృష్ణ లు , జనసేన పార్టీ పేషీ నుండి వచ్చిన అధికారులు, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ డి. సూర్య భవాని, వీరకుమారి లు వార్డ్ కౌన్సిలర్ రాయుడు శ్రీనివాస్ లుపాల్గొన్నారు. ఉపాధ్యాయులను ఈ విధంగా సత్కరించడంపై పాఠశాల సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## ఆదిత్య లో ఎన్ ఎస్ ఎస్ విభాగం ఆధ్వర్యంలో కంటి వైద్య శిబిరం

ప్రజా భూమి గండేపల్లి.




ఆదిత్య విశ్వవిద్యాలయం ఎన్ ఎస్ ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో రాజమండ్రి మాక్స్ విజన్ కంటి ఆసుపత్రి సహకారంతో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించబడింది. ఈ శిబిరం ఉద్దేశ్యం కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పించడం, విద్యార్థులు, సిబ్బంది ఉచిత కంటి పరీక్షలు చేయించడం. ఈ శిబిరంలో మొత్తం 400 మంది కంటి పరీక్షలు చేయించుకున్నారు. వారిలో కొంతమందికి మరింత చికిత్స లేదా శస్త్రచికిత్స అవసరమని వైద్యులు సూచించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ ప్రో చాన్సలర్ డాక్టర్ ఎం. శ్రీనివాసరెడ్డి, వైస్ చాన్సలర్ ప్రొఫెసర్ ఎం. బి. శ్రీనివాస్, ప్రో వైస్ చాన్సలర్స్, డాక్టర్ ఎ. రమేష్, డాక్టర్ ఎస్. రామశ్రీ, రిజిస్ట్రార్ డాక్టర్ జి. సురేష్ మరియు డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ డి. కిషోర్ హాజరయ్యారు. కార్యక్రమంలో పాల్గొన్న ఈ విశిష్ట అతిథులు సభను ఉద్దేశించి ప్రసంగించారు. ఈ శిబిరాన్ని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఐ.వి. వీరాంజనేయులు సమన్వయంతో, వాలంటీర్ల సహకారంతో విజయవంతంగా నిర్వహించారు.

## పంచాయితీ పురోగతి సూచిక పరివర్తన వ్యాప్తిపై ఒక్కరోజు వర్క్ షాప్

ప్రజా భూమి గండేపల్లి.

గండేపల్లి మండల ప్రజా పరిషత్ సమావేశ మందిరము నందు గురువారం నిర్వహించిన పంచాయితీ పురోగతి సూచిక (పి ఏ ఐ) వెర్షన్ 1.0 నుండి వెర్షన్ 2.0 వరకు పరివర్తన వ్యాప్తిపై ఒక్కరోజు వర్క్ షాపు నిర్వహించడం జరిగిందని ఎండిఓ చంద్ర రావు తెలిపారు. పి ఎ ఐ వెర్షన్ 2.0 నందు ఏ, ఏ ప్లస్ లలో సాధించుట కొరకు అనుసరించ వలసిన విధివిధానాలు మరియు 2023/24 సంవత్సరంలో ఏ, ఏ ప్లస్ సాధించుట గురించి పంచాయతీ కొరకు తీసుకోవలసిన సూచనలు తెలియజేశారు ఈ వర్క్ షాప్ లో ఎంపీటీసీ సభ్యులు గ్రామ సర్పంచులు లైన్



డిపార్ట్మెంట్ అధికారులు మండల అభివృద్ధి అధికారి మరియు డిప్యూటీ ఎంపీడీవో అందరూ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బౌరువాక సర్పంచ్ సత్యనారాయణ ను పరామర్శించిన ముద్రగడ



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

బౌరువాక గ్రామానికి చెందిన సర్పంచ్ దొడ్డి సత్యనారాయణ భార్య గౌరి కళ్యాణి అనారోగ్యంతో ఇటీవల కాలం లో మరణించడం తో సర్పంచ్ సత్యనారాయణ ని వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరి బాబు గురువారం పరామర్శించి ఓదార్చి ధైర్యం చెప్పారు. సత్యనారాయణ భార్య గౌరీ కళ్యాణి చిత్రపటానికి ముద్రగడ గిరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. గౌరీ కళ్యాణి చిన్న వయసులోనే మరణించడం చాలా బాధాకరణమని ఆమె ఆత్మకు శాంతి కలగాలని భగవంతుణ్ణి ప్రార్థించారు.

## ముదునూరి మురళీకృష్ణ రాజు నివాసంలో యనమల కృష్ణ కలసి సంగీభావం



ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు

వై సి పి నాయకుడు ముదునూరి మురళీకృష్ణ రాజు తండ్రి ముదునూరి రామరాజు ( 86 ఏళ్ళవయస్సు ) పెద్దాయన పై రాజకీయ కుట్రలలో భాగంగా అన్యాయంగా అక్రమ కేసులు పెట్టడం జరిగింది. ఈ విషయం తెలిసిన వై. యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు యనమల కృష్ణ, యనమల ఎడ్ల పందాల కృష్ణ వైసిపీ నాయకులు ప్రత్తిపాడు నియోజకవర్గ వై.యస్. ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీ కృష్ణం రాజు ని వారి నివాసంలో కలసి వివరాలు అడిగి తెలుసుకుని వారికి సంఘీభావం తెలపటం జరిగింది.

## వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్న ఎమ్మెల్యే

ప్రజాభూమి, వి.ఆర్.పురం.



రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్సీ సంక్షేమ కమిటీ చైర్పర్సన్ మిరియాల శిరీషా దేవి నేడు శుక్రవారం వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు. ఉదయం 10:00 గంటలకు వడ్డీగూడెం నుండి పర్యటన ప్రారంభమవుంది. అనంతరం కూనవరం బ్రిడ్జి వద్ద చేరుకుని బోటు ద్వారా ప్రయాణం చేసి. ఉదయం 10:30 గంటలకు చింతరేవుపల్లి గ్రామం, 11:30 గంటలకు రామవరం గ్రామాన్ని సందర్శిస్తారు. మధ్యాహ్నం 1:00 గంటలకు భోజన విరామం అనంతరం, మధ్యాహ్నం 2:30 గంటలకు కూనవరం మండలంలోని విజయ భాస్కర్ కాలనీని పరిశిలిస్తారు. సాయంత్రం 4 గంటలకు శబరి కొత్తగూడెం గ్రామంలో పర్యటనలో పాల్గొంటారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి వరద బాధితులను పరామర్శించి, బాధితుల సమస్యలను తెలుసుకొనున్నారు. కావున స్థానిక ప్రజలు, కూటమి పార్టీల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఈ కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరుతున్నామనీ మండల ఎన్డీఏ కూటమి నాయకులు కోరుతున్నారు.

### ఎరువులు దుకాణాలు ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఎ పీవో

ప్రజాభూమి, వి.ఆర్.పురం.

చింతూరు డివిజన్లో గల చింతూరు మండలంలోని ఎరువులు దుకాణాలను ఐటిడిఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ శుభమ్ నోక్వాల్ ఆకస్మిక తనిఖీ చేశారు. మండలంలోని ఎరువులు దుకాణాలు మన గ్రోమోర్ సెంటర్ మరియు షెహెన్నా ఆగ్రోస్ షాపులను తనిఖీ చేశారు. సంబంధిత పత్రాలు గోడౌన్ పరిసరాలు అన్ని సరిగా ఉన్నాయో లేదో అని వెరిఫై చేశారు. ఎపోస్ యంత్రం తోనే బిల్లులు ఇవ్వాలని, రైతులకు అవసరం మేరకు ఎరువులను ఇవ్వాలని సూచించారు. ఎంఆర్పి ధరలకు మించి ఎక్కువ అమ్మరాదని ఆదేశించారు. త్వరలోనే అన్ని ఆర్ ఎస్ కె రైతు సేవా కేంద్రం మరియు గ్రోమోర్ కి యూరియా సరఫరా జరుగునని రైతులు ఆందోళన చెందవద్దు అని తెలిపారు. ఈ తనిఖీ లో భాగంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ చింతూరు, చింతూరు మండల వ్యవసాయాధికారి, ఉద్యాన శాఖ అధికారి ఎస్ఐ చింతూరు పాల్గొన్నారు.



ప్రజాభూమి


## ఈ క్రాప్ బుకింగ్ చేయించుకోండి. ఏవో కాత్యాయని



ప్రజాభూమి, పుట్లూరు

పుట్లూరు మండల వ్యాప్తంగా రైతులు ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలకు ఈక్రా కుకింగ్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కాత్యాయని తెలిపారు మండలంలో జరుగుతున్న ఈ క్రాప్ బుకింగ్ విధానాన్ని ఆమె గురువారం పరిశీలించడం జరిగినది ఈ క్రాప్ బుకింగ్ చేయించుకుంటేనే ప్రభుత్వం నుంచి పంట రుణాలు నష్టపరిహారాలు అందుతాయని కావున తప్పకుండా ప్రతి ఒక్కరూ ఈక్రా బుకింగ్ చేయించుకోవాలని ఆమె తెలిపారు రైతు సేవా కేంద్రంలోని వ్యవసాయ సిబ్బందిని కలిసి చేయించుకోవాలని ఆమె తెలిపారు.

## ఘనంగా జరిగిన ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు



ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాల నందు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు కరస్పాండెంట్ భాస్కర్ రెడ్డి, డైరెక్టర్ బాలం లక్ష్మీనారాయణ రెడ్డి,ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అధ్యాపకులను శాలువా,బొకెలతో సత్కరించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్షవర్ధన్ మాట్లాడుతూ, ఉపాధ్యాయ వృత్తికి వన్నె తెచ్చిన డా" సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి రోజున మా అధ్యాపక బృందాన్ని సత్కరించుకోవటం చాలా ఆనందించదగ్గ విషయం అని,ప్రతి ఉపాధ్యాయునికి ఈ రోజు ఒక భావోద్వేగ భరిత సందర్భమని తెలిపారు.ఈ కార్యక్రమంలో కళాశాల ఇన్చార్జి రమేష్,అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సూపర్ సిక్స్- సూపర్ హిట్ సభకు భారీగా ఏర్పాట్లు

### వైసీపీ దుష్ప్రచారానికి సమాధానం అనంతపురం నుంచి ఇస్తాం

### : ఎమ్మెల్యే దగ్గుపాటి, రాష్ట్ర, జిల్లా టీడీపీ నాయకులు



ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి

ఈ నెల 10న అనంతపురం నగరంలో "సూపర్ సిక్స్- సూపర్ హిట్" విజయోత్సవ సభను అధికార టిడిపి ప్రభుత్వం నిర్వహించనుంది. ఈ సభకు సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి. ఈ సందర్భంగా గురువారం రాష్ట్ర, జిల్లా నాయకులు ఏర్పాట్లను పరిశీలించారు. స్థానిక అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ఆధ్వర్యంలో నాయకులంతా ఈ సభాస్థలి ఏర్పాట్లను పరిశీలించి.. నిర్వాహకులకు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ, ముఖ్యమంత్రి ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ మంతెన సత్యనారాయణ, ఎమ్మెల్సీ బీద రవిచంద్ర యాదవ్, ఎమ్మెల్యేలు దగ్గుపాటి, సురేంద్రబాబు, పార్టీ జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్, గుంటూరు మేయర్, టిడిపి అబ్జర్వర్ కోవెలమూడి రవీంద్ర, రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ బీవీ వెంకటరాముడు ఇతర ముఖ్య నాయకులు, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ బీద రవిచంద్ర, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ లు మాట్లాడుతూ, రెండేళ్లలో తొలిసారి రాష్ట్ర స్థాయి కార్యక్రమం జిల్లా కేంద్రంలో జరుగుతోందన్నారు. 10వ తేదీన ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహా ఎమ్మెల్యేలంతా వస్తారన్నారు. ఈ సభను పూర్తిస్థాయిలో విజయవంతం చేస్తామని దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. నిన్నటి వరకు సూపర్ సిక్స్ పథకాలపై వైసీపీ దుష్ప్రచారం చేసిందని.. ఇప్పుడు హామీల అమలు తర్వాత కొత్త విష ప్రచారాలకు తెరలేపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యూరియా కొరత అంటూ ప్రచారం మొదలు పెట్టారని, ఎక్కడా యూరియా కొరత అనేది లేదని అన్నారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు మాట్లాడుతూ, ఈ సభ విజయవంతం చేయడం మా బాధ్యత అని అన్నారు. అలాగే ప్రజలకు కూడా పెద్ద ఎత్తున తరలి రావడానికి సిద్ధంగా ఉన్నారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీనీవా ప్రాజెక్టును పూర్తి చేసి అన్ని ప్రాంతాలకు నిరుస్తున్నారన్నారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆధ్వర్యంలో త్వరలో రోడ్ల నిర్మాణానికి పంచాయతీరాజ్ తరపున నిధులు పెద్ద ఎత్తున వస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి ఆలం నరసానాయుడు, రాష్ట్ర కార్యదర్శులు తలారి ఆదినారాయణ, బుగ్గయ్య చౌదరి, రాయల్ మురళి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీధర్ చౌదరి, అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు కోనంకి గంగారామ్, టిడిపి నాయకులు ఫిరోజ్ అహ్మద్, మోహన్ కుమార్, సంగా తేజస్విని, వడ్డే భవాని, నెట్టెం బాలకృష్ణ, డైరెక్టర్లు పి ఎల్ ఎన్ మూర్తి, పోతుల లక్ష్మీనరసింహులు, పరమేశ్వర్, కొండన్న టిడిపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా తయారు చేయాలి

### టిడిపి నియోజకవర్గ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ధర్మవరం పట్టణంలో మీ సమస్య మా బాధ్యత కార్యక్రమంలో పలు వార్డులు లో పరిటాల శ్రీరామ్ సందర్శించారు. ప్రజలు ఎక్కువ భాగం శానిటేషన్ పై పలు ఫిర్యాదులు చేయగా వాటిపై స్పందించిన పరిటాల శ్రీరామ్ ఎర్రగుంట సర్కిల్ లో గల తెలుగుదేశంపార్టీ కార్యాలయంలో పట్టణ మున్సిపల్ విభాగంలో గల శానిటేషన్ అధికారులు, సచివాలయ శానిటేషన్ సెక్రటరీలు, శానిటేషన్ వర్కర్లతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా పరిటాల శ్రీరామ్ అధికారులను, వర్కర్లను ఉద్దేశించి మాట్లాడుతూ, ధర్మవరం పట్టణంలో శానిటేషన్ సమస్య తీవ్ర స్థాయిలో ఉందని దానిపై తక్షణమే ప్రతి ఒక్కరు దృష్టిసారించి, పట్టణాన్ని క్లీన్ అండ్ గ్రీన్ గా ఉంచే బాధ్యతను అధికారులు, వర్కర్లు తీసుకోవాలని వారికి సూచించారు. పట్టణంలో ఎక్కడపడితే అక్కడ చెత్త పడేయడాన్ని పలు వార్డుల్లో గల ప్రజలు నా దృష్టికి తీసుకురావడంతో ఈ సమావేశం ఏర్పాటు చేశానని తెలిపారు. పట్టణ జనాభా 1.70 లక్షలకు పెరిగిందని జనాభా ప్రాతిపదికన శానిటేషన్ వర్కర్స్ ను పెంచే విధంగా చొరవ తీసుకోవాలని పరిటాల శ్రీరామ్ శానిటేషన్ వర్కర్లు కోరారు.అదేవిధంగా పలు సచివాలయాల్లో శానిటేషన్ సెక్రటరీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వెంటనే శానిటేషన్ సెక్రటరీ పోస్టులు భర్తీ చేయాలని అధికారులు పరిటాల శ్రీరామ్ దృష్టికి తీసుకువచ్చారు.అదే విధంగా మున్సిపాలిటీలో చెత్త సేకరణ చేసే మినీ జెసిబి లు పాడైపోయాయని వాటిని కూడా ఆధునీకరించి రిపేరు చేయించి ఇవ్వాలని పరిటాల శ్రీరామ్ కు అధికారులు, వర్కర్లు విజ్ఞప్తి చేశారు. స్పందించిన పరిటాల శ్రీరామ్ తక్షణమే మంత్రి సత్య కుమార్ దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కరిస్తామని అంతలోపు ప్రతివార్డులోనూ శానిటేషన్ సమస్య లేకుండా చూడాలని అధికారులను వర్కర్లను కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గుత్తి, తాడిపత్రి రైల్వే ప్రయాణికులకు శుభవార్త: ఎంపీ అంబిక

ప్రజా భూమి, అనంతపురం ప్రతినిధి



గుత్తి, తాడిపత్రి ప్రాంత ప్రజల విజ్ఞప్తుల మేరకు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ ప్రత్యేకంగా కృషి చేయగా, రైల్వే బోర్డు స్పందించి పలు ముఖ్యమైన రైళ్లకు హాల్ట్ కల్పిస్తూ ఆమోదం తెలిపింది. ఈ నిర్ణయం అనంతపురం పార్లమెంట్ పరిధి ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా మారనుంది. రాబోయే రోజుల్లో రైళ్లు గుత్తి, తాడిపత్రి స్టేషన్లలో ఆగనుండటం ద్వారా ప్రయాణికులకు సౌకర్యం కలగనుంది. గుత్తి జంక్షన్ రైల్వే స్టేషన్లో హాల్ట్ కల్పించిన రైళ్లు, రైలు నెంబర్ 16351 నాగర్ కోయిల్ ఎక్స్ప్రెస్ హాల్ట్ గుత్తి జంక్షన్ (10.54/10.55) రైలు నెంబర్ 16352 బొంబాయి సి ఎస్ ఎం టి నగర్ కోయిల్ ఎక్స్ప్రెస్ హాల్ట్ గుత్తి జంక్షన్ (02.14/02.15)

తాడిపత్రి రైల్వే స్టేషన్లో హాల్ట్ కల్పించిన రైళ్లు, రైలు నెంబర్ 16352 బొంబాయి సి ఎస్ ఎం టి నాగర్ కోయిల్ ఎక్స్ప్రెస్ (1.29/1.30) రైలు నెంబర్17622 తిరుపతి ఔరంగాబాద్ వీక్లీ ఎక్స్ప్రెస్ (02.09/ 02.10)

రైలు నెంబర్ 20953 ఎం జి ఆర్ చెన్నై సెంట్రల్ అహ్మదాబాద్ సూపర్ఫాస్ట్ ఎక్స్ప్రెస్ వేలలు 04.39/04.40) అదేవిధంగా, అనంతపురం పార్లమెంట్ పరిధిలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ చేసిన మరిన్ని విజ్ఞప్తులు కూడా రైల్వే బోర్డు పరిశీలనలో ఉన్నాయి. వాటికి కూడా త్వరలో అనుకూలమైన నిర్ణయాలు వస్తాయని ఆశిస్తున్నాము. ఈ సందర్భంగా ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ "ప్రజల అవసరాలు నెరవేర్చడం నా ధ్యేయం. రైల్వే హాల్ట్‌ల ద్వారా గుత్తి, తాడిపత్రి ప్రయాణికులకు మరింత సౌకర్యం కలగనుంది. మిగతా విజ్ఞప్తులపై కూడా త్వరలో శుభవార్త రాబోతుంది" అని పేర్కొన్నారు. అనంతపురం, రాయల చెరువు పలు రైల్వే స్టేషన్లలో రైళ్లు హాల్ట్ కి సంబందించిన ప్రతిపాదనలు అందించగా, రైల్వే శాఖ ఆమోదానికి సిద్దంగా ఉందన్నారు. గుత్తి, తాడపత్రి, రాయలచెరువు తదితర ప్రాంతాల ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేశారు.

## కోలాహలంగా వినాయక విమజ్జనం

### -ఆలస్యంగా ప్రారంభమైన శోభాయాత్ర-ప్రతిమలు చూడటానికి తరలి వచ్చిన అశేష జనవాహిని

ప్రజాభూమి, హిందూపురం టౌన్



వినాయక చవితిని పురస్కరించుకొని పట్టణంలో వివిద ప్రాంతాలలో వందలాది వినాయక ప్రతిమలను ప్రతిష్టించి 9 రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించి గురువారం వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పట్టణంలో కోలాహలంగా జరిగింది. ప్రతి సంవత్సరం సాయంత్రం పాటికి పట్టణంలో వివిధ ప్రాంతాల్లో ప్రతిష్టించిన వినాయక ప్రతిమలు శోభాయాత్రలో ఉండేవి. అయితే గత సంవత్సరం తరహాలోనే ఈ సంవత్సరం పోలీసుల అవగాహన రాహిత్యం వల్ల సామంత్రం 6 గంటలు అయిన అయా ప్రాంతాల నుంచి ప్రతిమలు శోభాయాత్రకు రాలేదు. చివరకు జిల్లా ఎస్పి కొన్ని వినాయక మంటపాల వద్దకు వెళ్లి



వినాయక మంటప నిర్వాహకులతో చర్చించి నిమజ్జనంకు ఆలస్యం అవుతుందని ప్రతిమలను తరలించాలని సూచించారు. దీంతో నిర్వాహకులు అన్ని సిద్ధం చేసుకుని శోభాయాత్రకు వచ్చే సమయానికి రాత్రి అయింది. అయినప్పటికి వివిధ ప్రాంతాల్లో పూజలు అందుకున్న వినాయకుడు పట్టణంలో ఊరేగుతూ అశేష జనవాహిని నడుమ గుడ్డం కోనేరులో నిమజ్జనం జరిగింది. ఈ సందర్భంగా పురపాలక సంఘం తరుపున భక్తులకు కావాల్సిన అన్ని సౌకర్యాలను కల్పించారు. స్వయంగా మునిసిపల్ చైర్మెన్ రమేష్ కుమార్, కమిషనర్ మల్లికార్జునతో పాటు ఇంజనీరింగ్ అధికారులు, ప్రత్యేక క్రేన్ లను ఏర్పాటు చేసి నిమజ్జన కార్యక్రమాన్ని చేపట్టారు. కోనేరు వద్ద టిడిపి, వైసిపి నాయకులతో పాటు పలువురు కౌన్సిలర్లు నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్నారు. కులమతాలకు అతీతంగా వినాయక నిమజ్జన కార్యక్రమంలో మైనార్టీ నాయకులు వివిద మసీదుల ముతవల్లీలు పాల్గొన్నారు. మైనార్టీ నాయకులు ఉమర్ ఫారూఖ్ ఖాన్ ఆధ్వర్యంలో పండ్లు, నీళ్ల పాకెట్లు పంపిణీ చేశారు. క్రైస్తవ సంఘం నాయకులు మింటు, ఉదయ్ కుమార్ ల అధ్వర్యంలో సి అండ్ ఐజి చర్చిలో వివిధ ప్రాంతాల నుంచి బందోబస్తు కోసం వచ్చిన పోలీస్ అధికారులకు, పోలీసులకు అల్పహారం అందించారు. టిడిపి నాయకులు ఆర్ఎంఎస్ షఫీవుల్లా ఆధ్వర్యంలో అర్ఎంఎస్ మెడికల్ స్టోర్ వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో షఫీవుల్లా, టిడిపి జిల్లా అధ్యక్షులు వడ్డే అంజినప్ప, పట్టణ అధ్యక్షులు ప్రెస్ వెంకటేష్, నూరుల్లా, తదితరులు పాల్గొన్నారు. నవీన్ నిశ్చల్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున భక్తులకు అన్నదాన కార్యక్రమంనిర్వహించారు. వినాయక నిమజ్జన కార్యక్రమాన్ని పురస్కరించుకొని కులమతాలకు, పార్టీలకు అతీతంగా అన్నదాన కార్యక్రమాలు, ప్రసాదం,నీటి సౌకర్యాలను కల్పించారు. గోకుల్ బార్ నిర్వాహకులు ముని ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. దీంతో పాటు పలువురు విరివిగ అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు.

### భారీ బందోబస్తును పర్యవేక్షించిన జిల్లా ఎస్పీ



వినాయక నిమజ్జనాన్ని పురస్కరించుకొని జిల్లా లోనే అత్యంత సమస్యాత్మక కేంద్రంగా వున్న హిందూపురంలో జిల్లా ఎస్పీ వి.రత్నతో పాటు జిల్లా అదనపు ఎస్పీ, హిందూపురం, పెనుకొండ డిఎస్పీల ఆధ్వర్యంలో పట్టణంలో భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. గుడ్డం కో నేరు వద్ద వినాయక నిమజ్జన ఏర్పాట్లను జిల్లా ఎస్పీ వి. రత్న పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి వి. రత్న నిమజ్జన ప్రాంతాలలో బందోబస్తు ఏర్పాట్లును అధికారులతో కలిసి పరిశీలించారు. బందోబస్తు విధులు నిర్వహిస్తున్న పోలీసు అధికారులతో సమీక్ష నిర్వసి చి, బందోబస్తు సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై దిశా నిర్దేశం చేశారు. బందోబస్తుకు వచ్చిన అధికారులు అందరికీ తమ విధులపై బ్రీఫింగ్ చేశారు. క్రమ పద్ధతిలో వినాయకులు ఊరేగింపుగా వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టణంలో రమమత్ పురం, సిపిఐ కాలనీ, హస్నాబాద్, ఆర్టిసి కాలనీ, చిన్న మార్కెట్, ముక్కడిపేట, కట్ట కింద, ఆర్పిజిటి రోడ్డు తదితర ప్రాంతా లలో స్వయంగా జిల్లా ఎస్పి పర్యటించి, బందోబస్తును ఏర్పాట్లను అధికారులతో కలిసి పరిశీలించారు. నిమజ్జనం చేసే కోనేరును పరి శీలించి పలు సూచనలు చేశారు. పట్టణంలో నిమజ్జనం పూర్తయ్యే వరకు అప్రమత్తంగా ఉండి విధులు నిర్వహించాలని పోలీస్ అధికార ఎలకు ఆదేశించారు. ప్రజలకు అసౌకర్యం, ట్రాఫిక్ అంతరాయం వంటివి లేకుండా చూడాలన్నారు. నిమజ్జన సమయంలో ఎటువంటి పొరపాట్లు జరగకుండా అన్ని శాఖలతో సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ, డీఎస్పీ, కేవీ మహేష్ , సీఐలు రాజగోపాల్ నాయుడు, అంజనేయులు, కరీం, జనార్ధన్, పలువురు సిఐలు, ఎస్ఐలు, పెద్ద ఎత్తున పోలీసులతో పాటు రెండు వజ్రవాహనాలతో బందోబస్తు నిర్వహించారు. దీంతో ఎక్కడ ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగలేదు.

## నేత్రదానంపై అపోహలు వద్దు

### నేత్రదాన ప్రతిజ్ఞ చేయాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి, అనంతపురము ప్రతినిధి



సమాజంలోని ప్రతి ఒక్కరూ నేత్రదానంపై అవగాహన కలిగి ఉండాలని నేత్రదానంపై ఎలాంటి అపోహాలు పెంచుకోవద్దని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. తెలిపారు. జాతీయ నేత్రదాన పక్షోత్సవాల కార్యక్రమాల నిర్వహణలో భాగంగా గురువారం ఉదయం అనంతపురంలోని ఆర్ట్స్ కళాశాల ప్రాంగణంలో రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొని అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూనేత్రదానంపై ప్రతి ఒక్కరిలోనూ అవగాహన అవసరమని తెలిపారు. నేత్రదానం చేసి ఇతరులకు సహాయం చేయాలని. నేత్రదానం చేస్తామని ప్రతి ఒక్కరు ప్రతిజ్ఞ చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.అనంతరం రెడ్ క్రాస్ సేవల గురించి జిల్లా కలెక్టర్మాట్లాడుతూ రెడ్ క్రాస్ కార్నియా సేకరణ కేంద్రమును త్వరలోనే పూర్తి స్థాయి "ఐ" బ్యాంక్ గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. అనంతరం రెడ్ క్రాస్ వైస్ ఛైర్మన్ డా .లక్ష్మణ్ ప్రసాద్.. విద్యార్థులతో నేత్రదాన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ కాలేజీ, ఎస్ ఎస్ బి ఎన్ డిగ్రీ కాలేజ్, ఏ కె ఎస్ ఎన్ మహిళా డిగ్రీ కాలేజీ, కె ఎస్ ఆర్ జూనియర్ కాలేజీ ల నుంచి 500 పైగా విద్యార్థులు వారి ప్రోగ్రామ్ ఆఫీసర్లు రెడ్ క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు, రెడ్ క్రాస్ నేత్ర కేంద్రము కమిటీ సభ్యులు, జిల్లా అంధత్వ నివారణ సంస్థ ప్రోగ్రామ్ మేనేజర్ డా. సైదన్న శాస్త్రి, ప్రభుత్వ ఆర్ట్స్ కాలేజ్ ప్రిన్సిపాల్ డా.పద్మజ ఇతర సామాజిక సేవా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సీఎం పర్యటనకు హెలిప్యాడ్ స్థల పరిశీలన

ప్రజాభూమి, అనంతపురము



రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఈ నెల 10న అనంతపురం జిల్లా పర్యటన నేపథ్యంలో హెలిప్యాడ్ ఏర్పాటు కోసం గురువారం ఉదయం నగరంలోని అనంతపురం – బెంగుళూరు జాతీయ రహదారిలో జిల్లా ఉన్నతాధికారులు స్థలాలను పరిశీలించారు. అక్కడి టాటా మోటార్స్ ఎదురుగా, ఉలవచారు రెస్టారెంట్, నెక్సా షోరూమ్ పక్కనున్న పలు స్థలాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ., జిల్లా ఎస్పీ పి.జగదీష్, అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ రహర్, తదితరులు అనుకూల స్థలాల కోసం పరిశీలించారు. ఈ సందర్భంగా మ్యాప్ ద్వారా ఆయా స్థలాల వివరాలను జిల్లా కలెక్టర్, ఎస్పీ అడిగి తెలుసుకుని పలు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ కేశవ నాయుడు, డిఎస్పీ శ్రీనివాసులు, సిఐ వెంకటేష్ నాయక్, ఆర్.అండ్.బి ఎస్ఈ మురళీకృష్ణ, ఈఈ రాజగోపాల్, తహసిల్దార్ హరికుమార్, మండల సర్వేయర్ రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ జి.వి.రమణకు ఘన సన్మానం

ప్రజాభూమి (ఎస్కేయూ), అనంతపురము



శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయ సోషియాలజీ విభాగాధిపతి ఆచార్య గిడ్డి వెంకట రమణను గురువారం యూనివర్సిటీ ఎగ్జామ్స్ సెక్షన్ సిబ్బంది ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ప్రత్యేకంగా సన్మానించారు. యూనివర్సిటీ డైరెక్టర్ ఆఫ్ ఎవాల్యూషన్ గా బాధ్యతలు స్వీకరించి దాదాపు 5 సంవత్సరాలకు పైగా ఎలాంటి రిమార్క్ లేకుండా తన బాధ్యతలు నిర్వహిస్తూ వేలాది మంది విద్యార్థిని, విద్యార్థులకు సేవలు అందస్తున్నారని ముఖ్య అతిథులు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామ్స్ కె.శ్రీరాములు నాయక్, డిప్యూటీ రిజిస్ట్రార్ బి.ఉమాపతి పర్యవేక్షకులు మల్కారి ఆలూరు లక్ష్మణరావు, ఆర్.చంద్రశేఖర్, ఏ. రాజశేఖర్, రమేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాభూమి, పుట్లూరు




పుట్లూరు మండలంలోని సి వెంగన్న పల్లి గ్రామానికి చెందిన అంబటి సుధాకర్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో గురువారం మృతి చెందడం జరిగినది వివరాల్లోకి వెళితే పుట్లూరు మండలంలోని వెంగన్న పల్లి గ్రామానికి చెందిన అంబటి సుధాకర్ రెడ్డి (వయసు 38 సంవత్సరాలు)తాడిపత్రి వద్దగల స్టీల్ ప్లాంట్ నందు విధులు నిర్వహిస్తున్నారు. రోజులాగే తన గ్రామం నుండి టు వీలర్ పై స్టీల్ ప్లాంట్ కు వెళ్తుండగా ఎస్ గూడూరు సమీపాన టాటా ఏఎస్ ఆటోను ఢీకొనడంతో తలకు మరియు కాలుకు బలమైన గాయం కావడంతో స్పృహ తప్పి పడిపోయిన అతనిని వెంటనే తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా పరిస్థితి విషమించడంతో అనంతపూర్ ఆస్పత్రికి రెఫర్ చేయడంతో అనంతపూర్ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గం మధ్యలో మృతి చెందడం జరిగినది ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు

## .జీఎస్టీ తగ్గింపుతో నిర్మాణ రంగానికి చేయూత

### రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి.సురేష్ కుమార్

ప్రజాభూమి, అనంతపురము/పుట్టపర్తి



కేంద్ర ప్రభుత్వం 56వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో తీసుకున్న పలు నిర్ణయాల్లో భాగంగా నిర్మాణ రంగానికి మినహాయింపులు ఇవ్వడం వల్ల దేశ వ్యాప్తంగా నిర్మాణ రంగం పుంజుకోవడానికి అవకాశం ఉంటుందని, తద్వారా వినియోగదారులకు ఎంతో మేలు చేకూరుతుందని రాష్ట్ర వినియోగదారుల సంఘాల సమాఖ్య ప్రధాన కార్యదర్శి జి.సురేష్ కుమార్ పేర్కొన్నారు. గురువారం విలేకరులతో మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన జిఎస్టి విధానంతో గతంలో వినియోగదారులు ఎంతో నష్టపోయే వారని, ప్రస్తుతం జీఎస్టీని తగ్గించడం వల్ల వివిధ రకాల వస్తు సేవలలో వినియోగదారులకు మేలు చేకూరిందని అన్నారు. సిమెంట్ పై జిఎస్టి తగ్గడం వల్ల నిర్మాణ రంగం పుంజుకుని మరింత వేగంగా ముందుకు సాగేందుకు అవకాశం ఉంటుందని హర్షం వ్యక్తం చేశారు.

## చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను పరిశీలించిన తులసి రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



వైయస్సార్ కడప జిల్లా, శ్రీ సత్య సాయి జిల్లాల సరిహద్దులో పార్నపల్లి సమీపాన చిత్రావతి నదిపై పది టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ ను గురువారం రాజ్యసభ మాజీ సభ్యులు ,కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ చిత్రావతి బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ కడప జిల్లాలో పులివెందుల అసెంబ్లీ నియోజక వర్గానికి , శ్రీ సత్య సాయి జిల్లాలో కదిరి, పుట్టపర్తి, ధర్మవరం నియోజకవర్గాలకు గుండెకాయ లాంటిది అన్నారు. అటు సాగునీటికి ,ఇటుత్రాగునీటికి ,అదే విధంగా పులివెందుల నియోజకవర్గంలో యురేని యం ప్లాంట్ కు నీటి సరఫరాను కూడా ఈ రిజర్వాయర్ అందిస్తుంది. ఈ రిజర్వాయర్ కాంగ్రెస్ పార్టీ మానస పుత్రిక అని తులసి రెడ్డి అన్నారు .1989లో దీనికి శంకుస్థాపన చేసినప్పటికీ కాంగ్రెస్ పాలన లోనే నిధులు కేటాయించి 2009లో పూర్తిగా వినియోగంలో కి తేవడం జరిగిందని తులసిరెడ్డి వివరించారు .కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి , ఉత్తన్న, నాగరాజు, రమణ తదితరులు పాల్గొన్నారు.

## నాగేశ్వర్ రెడ్డిని పరామర్శించిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల నగిరిగుట్టకు చెందిన వైకాపానాయకుడు పద్మనాభరెడ్డి సోదరుడు ఇటీవల కాలంలో రోడ్డు ప్రమాదంలో గాయపడి పులివెందుల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్సపొందుతున్న రావుల కొలను నాగేశ్వర్ రెడ్డిని ఎంపీ అవినాష్ రెడ్డి గురువారం ప్రభుత్వ ఆసుపత్రికి చేరుకుని నాగేశ్వర్ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఎంపీ అవినాష్ రెడ్డి డాక్టర్లతో నాగేశ్వర్ రెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. మెరుగైన వైద్యం అందించాలని వారికి సూచించారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఆర్.జి పల్లె పాఠశాల ఉపాధ్యాయుడు ఎంపిక

ప్రజాభూమి ముద్దనూరు



మండల పరిధిలోని ఆర్ జి పల్లె పాఠశాలలో ఇన్ చార్జ్ ప్రధానోపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న రవిశంకర్ జిల్లా అధికారులు ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేసినట్లు ఎంఈఓ నాగేశ్వర్ నాయక్ తెలిపారు. ఆయన బదిలీపై రాజు గురువాయి పల్లె జిల్లా పరిషత్ పాఠశాల వచ్చినప్పుడు కేవలం 67 మంది విద్యార్థులే ఉండేవారని, తోటి ఉపాధ్యాయుల ప్రజల సహకారంతో నేడు 167 మంది విద్యార్థులు ఈ పాఠశాలలో విద్యాభ్యాసం చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గత సంవత్సరం 10వ తరగతిలో నూరు శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు పేర్కొన్నారు. ఈయన సేవలు గుర్తించిన జిల్లా అధికారులు అవార్డుకి ఎంపిక చేసి శుక్రవారం జిల్లా సచివాలయంలో అవార్డు ప్రధాన ఉత్సవం చేస్తున్నట్లు తెలిపారు. తోటి ఉపాధ్యాయులు గ్రామ ప్రజలు విద్యార్థిని విద్యార్థులు హర్షం వ్యక్తం చేశారు.

## ఉత్తమ ఉపాధ్యాయులుగా ఒంటిమిట్ట మండలానికి ముగ్గురు ఎంపిక

ప్రజా భూమి ఒంటిమిట్ట



డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతిని పురస్కరించుకుని ప్రతి ఏడాది సెప్టెంబర్ 5న ఉత్తమ ఉపాధ్యాయులకు జిల్లా స్థాయిలో అవార్డులు ప్రదానం చేయడం ఆనవాయితీగా కొనసాగుతున్నదని ఒంటిమిట్ట మండలం విద్యాశాఖ అధికారి-2 బ్రహ్మయ్య తెలిపారు గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, ఈ ఏడాది జిల్లాస్థాయి కమిటీ ద్వారా ఎంపికైన ఉత్తమ ఉపాధ్యాయుల్లో ఒంటిమిట్ట మండలానికి చెందిన ముగ్గురు ఉపాధ్యాయులు చోటు దక్కించుకున్నారని తెలిపారు. వీరిలో చింతరాజుపాలెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుడు బల్లపాల ప్రభూషణ్, పెన్నపేరూరు పాఠశాల నుంచి శివరామకృష్ణంరాజు, చలపతిపల్లి పాఠశాల ఉపాధ్యాయురాలు సౌభాగ్య లక్ష్మి ఉన్నారని పేర్కొన్నారు జిల్లా స్థాయిలో ఎంపిక కావడం మండలం పట్ల గౌరవంగా ఉందని, వారి సేవలను అభినందిస్తున్నామని బ్రహ్మయ్య పేర్కొన్నారు. వారు మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## సాంకేతిక విద్యపై విద్యార్థులు మక్కువ పెంచాలి

### - డా. పసుపులేటి శంకర్

ప్రజా భూమి ఒంటిమిట్ట:

నేటి పోటీ ప్రపంచంలో విద్యార్థులు సాంకేతిక విద్య పట్ల మక్కువ పెంచుకోవాలని పోతన సాహిత్య పీఠం అధ్యక్షులు డా. పసుపులేటి శంకర్ సూచించారు. కడప శివారులోని శ్రీ శ్రీనివాస ఇంజినీరింగ్ కళాశాలలో గురువారం నిర్వహించిన విద్యార్థుల పరిచయ వేదిక కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ "ప్రపంచ మార్కెట్‌లో పోటీకి తగిన విధంగా విద్యార్థులు అంకితభావంతో పాటు సంకల్పబలంతో విద్యను అభ్యసించాలి" అని పేర్కొన్నారు. సర్ సి.వి.రామన్ తర్వాత సామాన్య శాస్త్రంలో నోబెల్ బహుమతిని ఏ భారతీయుడు పొందలేదని చెప్పిన ఆయన, చంద్రయాన్ మిషన్‌లో ఒంటిమిట్ట మండలం మాధవరం గ్రామానికి చెందిన యువ శాస్త్రవేత్త పాల్గొనడం గర్వకారణమన్నారు.కళాశాలల అభివృద్ధికి అధ్యాపకులు, ఆచార్యులు విద్యార్థుల్లో ప్రమాణాలు పెంపొందించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల చైర్మన్ బి. శ్రీనివాసులు, ప్రిన్సిపాల్ డా. నాగరాజు, హెచ్‌ఓడీలు, సిబ్బంది పాల్గొన్నారు. చివర్లో కళాశాల యాజమాన్యం డా. శంకర్‌ను ఘనంగా సన్మానించింది. కార్యక్రమం జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమై,జాతీయ గీతంతో ముగిసింది.




## ఉల్లి,చీనీ రైతులకు ప్రభుత్వం గిట్టుబాటు కల్పించాలి

### సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలం

### ప్రజా దర్బార్ లో ఎంపీ అవినాష్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల



ఉల్లి, చీని రైతులకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు గిట్టుబాటు ధర కల్పించాలని, రైతులను గాలికి వదిలేసిన ఈ కూటమి ప్రభుత్వంలో రైతులకు కన్నీటి కష్టాలు మొదలయ్యాయి అని, ఎన్నికలకు ముందు కూటమి నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మి రాష్ట్ర ప్రజల మోసపోయారని, సూపర్ సిక్స్ పథకాలు అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని, నాయకులు కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని వైకాపా ప్రభుత్వం మీకు ఎల్లవేళ లా అండగా ఉంటుందని, రాష్ట్రంలో సూపర్ సిక్స్ పథకాలు నత్తనడకన నడుస్తున్నాయ ని, ఇచ్చిన హామీలను నెరవేర్చక ప్రజలను వెన్ను పోటు పొడిచిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కారమే వైకాపా పార్టీ ధ్యేయ మని ఎంపీ అవినాష్ రెడ్డి అన్నారు. గురువారం ఆయన నివాసంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ ఎన్నికలకు ముందు కూటమి ప్రభుత్వం ప్రజల కు, మహిళలకు మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కూటమి ప్రభుత్వం హామీలు నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఎన్నికల ముందు చెప్పిన హామీలు నత్తనడకన నడుస్తున్నాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం గద్దెనెక్కి 14 నెల లు అయినా కూడా ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. విద్యార్థులను, నిరుద్యోగులను నిలువెత్తున మోసం చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అన్నారు. కూటమి నాయకులు చెప్పిన మాయమాటలు నమ్మి వెన్నుపోటు ప్రభుత్వాన్ని గద్దెనెక్కించిన రాష్ట్ర ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారన్నారు. అంతకు ముందుగా పులివెందుల నియోజకవర్గం ప్రజలు ఇతర ప్రాంతాల ప్రజలు ఆయననుకలిసి వినతిపత్రాలను అందజేశారు. మరి కొంతమంది సమస్యలను ఆయనకు నేరుగా వివరించారు.ఆయన వారి సమస్యలను సావదా నంగా విని వారి సమస్యలను పరిష్కరింపజేసేం దుకు కృషి చేస్తా అన్నారు. మరి కొంతమంది సమస్యలను అధికారులతో చరవాణిలో మాట్లాడి పరిష్కరింపజేశారు.

## సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



కడప జిల్లా కాశినాయన మండలం, మండల కేంద్రమైన నరసాపురం గ్రామంలో గురువారం తెల్లవారుజామున 5 గంటల 30 ని" లకు బారాగజ్ మహబూబ్ బాషా కుమారుడు మహబూబ్ పీరా (27 సం) అనే యువకుడు 108 సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా తనువు చాలించడం చాలా బాధాకరమని, ఇది పూర్తిగా 108 సిబ్బంది మరియు ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది నిర్లక్ష్యం కారణంగానే జరిగిందని పీసీసీ సభ్యులు అన్వర్ మండిపడ్డారు.

మృతుని ఇంటికి వెళ్లి తల్లిదండ్రులను పరామర్శించిన ఆయన మహబూబ్ పీర మృతికి 108 సిబ్బంది మరియు నరసాపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బందే కారణమని ఆయన దుయ్యబట్టారు. నరసాపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో దాదాపు 17 గ్రామపంచాయతీలు 15 నుంచి 20 వేల జనాభాకు సేవలు అందిస్తుందని అలాంటి ఆరోగ్య కేంద్రంలో 24 గంటలు వైద్య సదుపాయాలు ఉండాల్సింది పోయి సిబ్బంది లేకపోవడం చాలా దుర్మార్గమని, కనీసం 108 ద్వారా ఇతర దూర ప్రాంతాలకు వెళ్లాలన్న 108 కూడా స్పందించకపోవడం చాలా దౌర్భాగ్యమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తగిన సమయానికి ఆక్సిజన్ అందించినట్లయితే ఆ యువకుడు బ్రతికే వాడని ఆయన పేర్కొన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం కారణంగా విద్యావంతుడైన ఒక యువకుడు బలైపోవడం ఆ తల్లిదండ్రులకు కడుపుకోతను మిగిల్చిందని, ఏకైక కుమారుడు కావడం మూలాన ఆ తల్లిదండ్రుల వ్యధ తీరనిదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు..108 కూడా నిర్వీర్యం అయిపోవడం చాలా దౌర్భాగ్యం అని ఈ ఘటనతోనైనా ప్రభుత్వంలో చలనం వచ్చి ప్రభుత్వం మేలుకొని 108 పై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ప్రతి ఒక్క ప్రాంతంలో 108 సేవలు అందించేలా చూడాలని ఈ ఘటనకు కారణమైన 108 సిబ్బంది, ఆసుపత్రి సిబ్బందిపై తక్షణమే చర్యలు తీసుకొని ఆ కుటుంబానికి సత్వర న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం

### - జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి

ప్రజాభూమి, వేంపల్లె



కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఇడుపులపాయ మాజీ సర్పంచ్, జనసేన పార్టీ నాయకులు పోతిరెడ్డి చలపతి పేర్కొన్నారు. గురువారం పులివెందుల లోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో వేంపల్లి టిడిపి మండల పరిశీలకులు రఘునాథ్ రెడ్డి ని పోతిరెడ్డి చలపతి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువ, పుష్పగుచ్ఛం తో ఆయనను ఘనంగా సన్మానించారు. కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి కూటమి ప్రభుత్వ అభివృద్ధి కి కృషి చేయాలని పోతిరెడ్డి చలపతి కి టిడిపి మండల పరిశీలకులు రఘునాథరెడ్డి సూచించారు. అనంతరం పోతిరెడ్డి చలపతి మాట్లాడుతూ ఇడుపుల పాయ గ్రామంలోను, వేంపల్లి మండలం లోనూ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కూటమి ప్రభుత్వం బలోపేతానికి సాయశక్తులా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్ర అభివృద్ధి కేవలం కూటమి ప్రభుత్వానికే సాధ్యమవుతుందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వం లో రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉన్నారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు సూపర్ 6 పథకాలు ఒక్కొక్కటిగా అమలు చేస్తుండటంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు, కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ప్రజలు నీరాజనం పలుకుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగమల్లిఖార్జున, మారుతి పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులకు ఆటల పోటీలు

ప్రజాభూమి, పులివెందుల



సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి(ఉపాధ్యాయ దినోత్సవం) సందర్భంగా పులివెందుల మండలం పరిధిలోని అచ్చువెల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు పాఠశా లలోని విద్యార్థులు ఆహ్లాదకరమైన వాతావరణం లో ఆటల పోటీలు మ్యూజికల్ చైర్స్, త్రో బాల్, షాట్ పుట్ లను గురువారం నిర్వహించారు. ఈ పోటీలలో మ్యూజికల్ చైర్స్ నందు ప్రథమ, ద్వితీ య తృతీయ బహుమతులు అంగడి నాగేంద్ర, రాజశేఖర్ రెడ్డి, నాగరాజు నాయక్ లు గెలుచుకొ న్నారు. షాట్ పుట్ లో ప్రథమ బహుమతి అంగడి నాగేంద్ర ద్వితీయ బహుమతి మధుసూ దన్ రెడ్డి తృతీయ బహుమతి ఎన్. వెంకట నాయుడు త్రోబాల్ ఆటలో నాగరాజు నాయక్ సూర్యుడు నాయక్ మధుసూదన్ రెడ్డి గారు ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. ప్రధానోపా ధ్యాయులు ఎన్. వెంకట నాయుడు, ఉపాధ్యాయు లు రాజశేఖర్ రెడ్డి, సూరుడు నాయక్, రాజు నాయక్, వల్లి సాహెబ్, మధుసూదన్ రెడ్డి, జార్జ్, సరోజ వాణి, విజయ లక్ష్మి పాల్గొన్నారు.

## చెరువులో ఆక్రమణలు కట్టడి చేస్తాం

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల మండలం రంగ సముద్రం చెరువును భూ ఆక్రమణ దారుల నుండి కాపాడుతామని రంగసముద్రం చెరువు నీటి సంఘం చైర్మన్ చెరుకూరి వీరచెంద్రాయుడు, తెలుగుదేశం పార్టీ జిల్లా కార్యదర్శి తిరిమాలశెట్టి సుబ్బారావులు పేర్కొన్నారు. రంగసముద్రం చెరువు ఆక్రమణలను తొలగించేందుకు చెరువు ట్రెంచింగ్ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ గత వైస్సార్సీపి పాలనలో నాయకులు యథేచ్ఛగా ఆక్రమించి బినామీ పేర్లతో పట్టాలు పుట్టించి పండ్ల తోటలు, స్విమ్మింగ్ పూల్, రోడ్లు వేసి ఆయకట్టు క్రింద ఉన్న వ్యవసాయ పొలాలకు నీళ్లు పారకం లేక బీళ్లుగా పెట్టుకున్న పరిస్థితులు చూసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, లోకేష్, పవన్ కళ్యాణ్, రెవెన్యూమంత్రి, జిల్లా కలెక్టర్, బద్వేలు ఆర్డీఒ, తహశీల్దార్, తెలుగుదేశం పార్టీ బద్వేలు ఇంచార్జి రితీశ్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే విజయమ్మకు అనేక పిర్యాదులు చేశామన్నారు. దీంతో కలెక్టర్ సూచనలతో ఆర్డీఓ అనేక పర్యాయాలు తనిఖీచేసి సర్వే చేయించి ఆక్రమణలు తొలగించేందుకు ఆదేశాలను ఇచ్చారన్నారు. వారి ఆదేశాల మేరకు చెరువు చుట్టూ ట్రెంచింగ్, కొట్టిస్తున్నామన్నారు. అదేవిధంగా మల్లకతవ, పోరుమామిళ్ల పెద్ద చెరువునుండి నీళ్లు వచ్చే ప్రతి కాలువలో ఆక్రమణలు తొలగించి, పుష్కలంగా నీటిని చెరువులో నింపి రైతుల బీడువారిన పొలాల్లో పచ్చని పంటలతో కళకళలాడుతూ ఉండేలా చూస్తామన్నారు.

## పైప్ లైన్ డ్యామేజ్ మరమ్మతులు చేపిస్తున్న మేజర్ సర్పంచ్ సుధాకర్

ప్రజాభూమి పోరుమామిళ్ల :



పోరుమామిళ్ల పట్టణంలో దాదాపు 24 కోట్ల రూపాయల నిధులతో వేస్తున్న రోడ్ల విస్తరణలో భాగంలో జెసిపితో గుంతలు తీస్తుండగా పైప్లైన్ పూర్తిగా డ్యామేజీ కావడంతో పోరుమామిళ్ల మేజర్ పంచాయతీలో నీటి సరఫరా ఆగిపోయింది. వెంటనే పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ స్పందించి పైప్ లైన్ డామేజ్ మరమ్మత్తులు దగ్గరుండి చేయిస్తున్నారు. పట్టణంలో నీటి సమస్య రాకుండా ప్రజలకు ఇబ్బంది కలగకుండా ఆయన వెంటనే స్పందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఎంపీ అవినాష్ రెడ్డికి వివాహ ఆహ్వాన పత్రికను అందజేసిన కౌన్సిలర్ కోడి రమణ, మిత్ర బృందం

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల పట్టణంలోని విజయ గార్డెన్స్ లో ఈనెల 29వ తేదీ జరగబోయే సాకే రాధ, సాకే వెంకటరమణ (కోడి రమణ) కుమారుడు సాకే వంశీ, శశికళ ల వివాహ వేడుకలకు హాజరు కావాలని గురువారం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి నివాసంలో ఆయనను కలసి మొదటి శు భలేఖను ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా 29వ తేదీ జరగబోయే తన కుమారుని వివాహ వేడుకలకు తప్పనిసరిగా హాజరుకావాలని ఎంపీని ఆయన కోరారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ 29 జరగబోయే వివాహ వేడుకలకు తప్పకుండా హాజరవుతారని ఆయనకు తెలిపారు. వివాహ పత్రిక అందజేసిన వారిలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, పట్టణ కన్వీనర్ హాల్ గంగాధర్ రెడ్డి, పట్టణ ఉపాధ్యక్షుడు, పార్నపల్లి కిషోర్, సాకే రాయుడు, కనక, శీను తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్యలో ముందస్తు మిలాద్, టీచర్స్ డే వేడుకలు

### - కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె




స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు మిలాద్ ఉన్ నబీ, ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను నిర్వహించినట్లు పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి అన్నారు. గురువారం పాఠశాల ఆవరణలో విధ్యార్థులు ఉపాధ్యాయుల వేషధారణలు, నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కవి డ్యాన్స్, మ్యూజిక్ అకాడమీ విధ్యార్థులు గాంధారి విద్యా నృత్యాన్ని ప్రదర్శించి ఆకట్టుకున్నారు. అలాగే కరస్పాండెంట్ మాట్లాడుతూ సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయ పాత్ర కీలకమన్నారు. వీరిని గౌరవించడం ద్వారా విధ్యార్థుల్లో క్రమశిక్షణ, జ్ఞానశక్తీ పెరుగుతాయని, వీరి చూపిన బాటలో నడిచి ఉన్నత స్థాయికి చేరుకోవాలని విధ్యార్థులను ఆకాంక్షించారు. అనంతరం ఉపాధ్యాయులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్య రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మానవత సభ్యత్వం ద్వారా సమాజ సేవలో భాగస్వాములు కావాలి

### - మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్. యోగీశ్వర బాబు

ప్రజాభూమి, వేంపల్లె

ప్రతి ఒక్కరు మానవతా సభ్యత్వం తీసుకుని సభ్యులుగా చేరి సమాజ సేవలో భాగస్వాములు కావాలని వేంపల్లి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల శాఖ చైర్మన్ చక్రపాణి రెడ్డి, కో -చైర్మన్ కావలి కృష్ణ తేజ, మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు లు పిలుపునిచ్చారు. ఈ మేరకు వారు గురువారం స్థానిక పట్టణంలో మానవత సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ప్రతి ఒక్కరు మానవత సభ్యత్వం తీసుకుని సభ్యులుగా చేరి మానవత స్వచ్ఛంద సేవా సంస్థ చేస్తున్న కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని మానవత మండల శాఖ అధ్యక్షులు డాక్టర్ యోగీశ్వర బాబు పిలుపునిచ్చారు. మానవత సభ్యత్వం తీసుకుని సభ్యులుగా చేరడం ద్వారా సంస్థ బలపడుతుందని అన్నారు. మంచి మనసుతో చేసే సేవ తోనే మనిషికి నిజమైన గౌరవం లభిస్తుందన్నారు. మానవత విలువలను ఆచరణలో



పెట్టినపుడే సమాజం ముందుకు సాగుతుందని తెలిపారు. మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కార్యక్రమాలు, రక్తదాన శిబిరాలు, ఉచిత కంటి ఆపరేషన్లు, ఉచిత ఆరోగ్య శిబిరాలు, ఆపదలో ఉన్న వారిని ఆదుకోవడం తదితర సేవా కార్యక్రమాలు మానవత స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మానవత స్వచ్ఛంద సేవా సంస్థ మండల కోశాధికారి సుభాష్, శ్రావణ్ కుమార్,

# ప్రజాభూమి

## తూర్పుగోదావరి 8

**శుక్రవారం, 5 సెప్టెంబర్, 2025**

## పేదల పెన్నిధి, పేదల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు

### సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.




రావులపాలెం – ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పేదలకు పెద్దన్నగా, పేదల పెన్నిధిగా, పేదల పక్షపాతిగా వ్యవహరిస్తున్నారని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెంలో కాపు కళ్యాణ మండపం గురువారం జరిగిన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో కూటమి ప్రభుత్వంలో సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీలో భాగంగా కొత్తపేట నియోజకవర్గంలో నాలుగు మండలాలకు కలిపి 98 చెక్కులు, 4 ఎల్వోసీలు మొత్తం 102 మందికి రూ.57,84,809లు సహాయంగా అందించామని తెలిపారు. కూటమి అధికారంలోకి వచ్చాక గత 15 నెలల కాలంలోనే 18 దఫాలుగా 434 మందికి రూ. 3.50కోట్లు సీఎం రిలీఫ్ ఫండ్ కింద చెక్కులను పంపిణీ చేయడం జరిగిందన్నారు.అనంతరం చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరై థాంక్యూ సీఎం సార్ అంటూ ప్లకార్డులు ప్రదర్శిస్తున్న చిన్నారులతో ముచ్చటించారు. వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో భాగంగా ఆత్రేయపురం మండలానికి చెందిన 18 మందికి రూ.11.05 లక్షలు,రావులపాలెం మండలానికి చెందిన 38 మందికి రూ.22.33 లక్షలు, కొత్తపేట మండలానికి చెందిన 30 మందికి రూ.16.27 లక్షలు, ఆలమూరు మండలానికి చెందిన 16 మందికి రూ.8.18లక్షలు, 4 ఎల్వోసీలకు గాను రూ.8.10లక్షలు మొత్తం 102 మందికి రూ.57,84,809ల విలువైన చెక్కులను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆకుల రామకృష్ణ,గుత్తుల రాంబాబు, ముదునూరి వెంకటరాజు,ఈదాల సత్యనారాయణ మూర్తి, కొప్పిశెట్టి ప్రసాద్, గనిశెట్టి వీరేష్, బూసి భాస్కరరావు, పల్లి యేసు, పాలింగి రవిచంద్ర తదితర కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎయిమ్స్ లో సీటు సాధించిన గొల్లపాలెం వాసి సచిత్!

ప్రజాభూమి,కాజులూరు.



కాజులూరు మండలం గొల్లపాలెం గ్రామానికి చెందిన రిటైర్డ్ వెటర్నరీ డాక్టర్ రామరాజు తనయుడు డాక్టర్ దాకారపు సచిత్ ఎయిమ్స్ (జమ్ము )లో సీటు సాధించారు.ఈమేరకు సచిత్ తండ్రి రామరాజు విషయాన్ని తెలియజేశారు.రామచంపురం నియోజకవర్గంలో కాజులూరు,కే.గంగవరం మండలం , కోటిపల్లి, తదితర ప్రాంతాల్లో వెటర్నరీ డాక్టర్ గా పనిచేసి రామారాజు దంగేరులో జూనియర్ వెటర్నరీ ఆఫీసర్గా పనిచేస్తూ ఇటీవల పదవీవిరమణ చేసిన సాకారపు రామరాజు రెండవ కుమారుడు డాక్టర్ సాకారపు సచిత్ ఆల్ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ పోస్టుగ్రాడ్యూట్లో చిల్డ్రన్స్ స్పెషలిస్ట్ విభాగం (పిడియాట్రిక్)లో సీటు సాధించారు. ఈయన ఎంబీబీఎస్ రాజానగరం జీఎస్ఎల్ మెడికల్ కాలేజీలో పూర్తిచేసి పీజీ సీటు కోసం ఎయిమ్స్ నిర్వహించిన ఎంట్రన్స్ టెస్టో మంచి ర్యాంక్ సాధించడంతో ఆయనకు జమ్మూలో సీటు దక్కింది. ప్రస్తుతం కాజులూరు మండలం గొల్లపాలెంలో నివాసం ఉంటున్న రామరాజు కుటుంబ సభ్యులు ఆయన రెండవ కుమారుడు డాక్టర్ సచిత్ ఎయిమ్స్ లో సీటు సాధించిన సందర్భంగా కాజులూరు, కే.గంగవరం, రామచంద్రపురం పరిసర ప్రాంతాల్లో ప్రముఖులు, బంధుమిత్రులు ఈసందర్భంగా అభినందించారు.

## రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ అన్నపూర్ణ :అభినందనల వెల్లువ

ప్రజాభూమి, రామచంద్రపురం.



రామచంద్రపురం నియోజకవర్గం నుంచి రాష్ట్ర నాటక అకాడమీ డైరెక్టర్ గా ఎన్నికైన పెంకే అన్నపూర్ణ కు పలువురు అభినందనలు తెలియజేశారు. బీసీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెంకే సాంబశివరావు సతీమణి పెంకే అన్నపూర్ణ ను రాష్ట్ర నాటక అకాడమీ చైర్మన్గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు గురువారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం వాసంశెట్టి ఫౌండేషన్ అధినేత వాసంశెట్టీ సత్యంను మర్యాదపూర్వకంగా కలిసి అన్నపూర్ణ దంపతులు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సిఫారసు మేరకు తనను డైరెక్టర్ గా నిర్మించారని కృతజ్ఞతలు తెలిపారు. నూతనంగా ఎన్నికైన చైర్మన్ అన్నపూర్ణకు సత్యంతో పాటు మార్కెట్ యార్డ్ కమిటీ వైస్ చైర్మన్ దడాల నాగార్జున, పలువురు కూటమి పార్టీ నాయకులు పుష్పగుచ్చాలతో అభినందనలు తెలిపారు.

## మండల అభివృద్ధి అధికారి ఆధ్వర్యంలో ఒక్కరోజు శిక్షణ

### పాల్గొన్న మండలంలోని ఎంపీటిసి లు, సర్పంచ్ లు.

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.

రావులపాలెం మండల ప్రజా పరిషత్ కార్యాలయం నందు మండలంలోని ఎంపిటిసి సభ్యులకు, సర్పంచ్ లకు , అందరు మండల స్థాయి అధికారులకు, పంచాయతీ కార్యదర్శులకు పిఎఐ గ్రామ పంచాయతీ పురోగతి సూచిక వెర్షన్ 1.0 నుండి 2.0 కు మార్చుట కు ఒక రోజు వర్క్ షాప్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం లో మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఇ. మహేశ్వర రావు, డిప్యూటి మండల పరిషత్ అభివృద్ధి అధికారి ఎం. శ్రీనివాసరావు లు శిక్షణ ఇచ్చారు.



## పట్టుదలతో విజయం సాధించిన లక్ష్మీ లావణ్య కు కలెక్టర్ అభినందనలు

ప్రజా భూమి తాళ్లపూడి



తాళ్లపూడి మండలం అన్నదేవర పేట గ్రామానికి చెందిన దివ్యాంగురాలు ఆకుల లక్ష్మీ లావణ్య ఇటీవల 10వ తరగతి వార్షిక పరీక్షల్లో 500 మార్కులలో 345 మార్కులు (69%) సాధించి మొదటి శ్రేణిలో ఉత్తీర్ణత సాధించిందని పేర్కొంటూ, జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి ఆమె ఇంటికి గురువారం స్వయంగా వెళ్లి అభినందించారు.ఆగస్టు 11 తేది న బొమ్మూరు కలెక్టరేట్ లో లావణ్య లక్ష్మీ కలెక్టర్ పి. ప్రశాంతిని కలిసినప్పుడు, ఆమె "మీ ఇంటికి వస్తా" అని చెప్పిన మాటను కలెక్టర్ గుర్తుంచుకుని, గురువారం తాళ్లపూడి మండలం పరిధి లో పర్యాటన లో భాగంగా లావణ్య లక్ష్మీ ఇదే గ్రామంలో ఉండడం గుర్తుకు వచ్చి ఆమె ఇంటికి వెళ్లి లావణ్య లక్ష్మీ ని ఆమె కుటుంబ సభ్యులను, గ్రామ ప్రజలను ఆశ్చర్యానికి గురి చేశారు.కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ, కృషి మరియు పట్టుదల ఉంటే ఏ రంగంలోనైనా విజయం సాధించ వచ్చని, అందుకు దివ్యాంగురాలు లక్ష్మీ లావణ్య ప్రత్యక్ష నిదర్శనం అని అన్నారు.లావణ్య లక్ష్మీ మాట్లాడుతూ, కలెక్టర్ తన ఇంటికి స్వయంగా వచ్చి ఆశ్చర్యానికి గురి చేసినందుకు ఎంతో సంతోషంగా ఉందని ఆమె అన్నారు

## పంచాయితీ అడ్వాన్స్ ఇండెక్స్ పై శిక్షణా కార్యక్రమం

### పాల్గొన్న మండలంలోని పంచాయతీ సిబ్బంది, ఎంపిటిసి లు

ప్రజాభూమి కొత్తపేట ప్రతినిధి.



ఆత్రేయపురం మండలం – మండల ప్రజా పరిషత్ కార్యాలయములో పంచాయితీ అడ్వాన్స్ ఇండెక్స్ పై శిక్షణా కార్యక్రమము నిర్వహించారు. ఈ సమావేశములో ముందుగా ఎంపిపి కుండా అన్నపూర్ణ, ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్, మండల ఉపాధ్యక్షులు పెన్మెత్స బంగార్రాజు, జాతిపిత మహాత్మా గాంధీ, భారతరత్న డా.బి.ఆర్.అంబేద్కర్ వారి చిత్రపటములకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం శిక్షణా కార్యక్రమమును ఉద్దేశించి ఎంపిపి కుండా అన్నపూర్ణ మాట్లాడుతూ ప్రధానంగా పంచాయితీలలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, శానిటేషన్, మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాల అమలు స్థితిగతులు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్షించారు. ఇండెక్స్ ప్రకారం ప్రతి పంచాయితీ యొక్క పురోగతి స్థాయిని పరిశీలించి, వెనుకబడిన పంచాయితీలపై ప్రత్యేక దృష్టి సారించాలని నిర్ణయించారు. ఎంపిడిఒ బి.కె.ఎస్.ఎస్.వెంకట రామన్ మాట్లాడుతూ పంచాయితీ అడ్వాన్స్ ఇండెక్స్ ద్వారా గ్రామాల అభివృద్ధి స్థాయిని క్రమం తప్పకుండా పర్యవేక్షించడం వలన పారదర్శకత పెరిగి, ప్రజలకు మెరుగైన సేవలు అందించగలమని తెలిపారు. ఈ శిక్షణాలో శిక్షణ పొందిన లొల్ల పంచాయితీ కార్యదర్శి కె.ఎస్.ఆర్. కృష్ణమాచార్యులు ప్రసంగించారు. ఈ శిక్షణా కార్యక్రమములో మండలంలోని అన్ని గ్రామాల యం.పి.టి.సి.సభ్యులు, గ్రామ సర్పంచులు, మండల స్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ పి. ఉమామహేశ్వరిదేవి కి స్టేట్ బెస్ట్ టీచర్ అవార్డు

### అభినందించిన వీసీ ప్రసన్నశ్రీ

ప్రజా భూమి ప్రతినిధి రాజానగరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ డిపార్ట్మెంట్ ఆఫ్ కామర్స్ అండ్ మేనేజ్మెంట్ స్టడీస్ ప్రొఫెసర్ పి. ఉమామహేశ్వరి దేవి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంచే ప్రతిష్టాత్మక రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు –2025 కు ఎంపికయ్యారని వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ తెలిపారు. గురువారం యూనివర్సిటీలో దీనికి సంబంధించిన వివరాలను వీసీ తెలియజేశారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం నుండి ఆచార్య పి ఉమామహేశ్వరి దేవి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపిక అయ్యారని అభినందనలు తెలిపారు. టీచర్స్ డే సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతులమీదుగా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును ఉమామహేశ్వరి దేవి అందుకుంటారని అన్నారు. నన్నయ యూనివర్సిటీలో ఆమె మేనేజ్మెంట్ ఆచార్యులుగా విధులు నిర్వహిస్తూ, యూనివర్సిటీ అడ్మిషన్స్ డైరెక్టర్ గా, ఉమెన్ సెల్ కోఆర్డినేటర్ గా సేవలందిస్తున్నారని తెలియజేశారు. ఉమామహేశ్వరిదేవి హైదరాబాద్ విశ్వవిద్యాలయంలోని స్కూల్ ఆఫ్ మేనేజ్మెంట్ స్టడీస్ నుండి 2015లో పిహెచ్డి పొందారని, ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఎంబీఏ మరియు ఎం.ఫిల్. పూర్తి చేశారని చెప్పారు. జీవితాంతం నేర్చుకోవాలనే తన నిబద్ధతతో ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో చేరిన తర్వాత ఇందిరా గాంధీ నేషనల్ ఓపెన్ యూనివర్శిటీ నుండి ఎం.కామ్ మరియు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్శిటీ నుండి సైకాలజీలో ఎం.ఎస్సీ. పూర్తి చేశారని అన్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని విద్యార్థులకు ఆదర్శంగా నిలవాలని శుభాకాంక్షలు తెలియజేశారు. రిజిస్ట్రార్ ఆచార్య కె.వి. స్వామి, ఆర్ట్స్ అండ్ కామర్స్ ప్రిన్సిపాల్ ఆచార్య డి జ్యోతిర్మయి, విభాగాధిపతి ఆచార్య ఎన్ ఉదయభాస్కర్, విశ్వవిద్యాలయ అధికారులు అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది ఉమామహేశ్వరిదేవికి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన

### అన్నదేవరపేట, రాగోలపల్లి ప్యాక్ సొసైటీ ల సందర్శన, రికార్డుల పరిశీలన

### రైతులతో కలెక్టర్ పి ప్రశాంతి ముఖాముఖి

ప్రజా భూమి ప్రతినిధి తాళ్లపూడి



తాళ్లపూడి మండలంలోని రాగోలపల్లి, అన్నదేవరపేట ప్యాక్ సొసైటీలలో ఎరువుల వినియోగం, సరఫరా పరిస్థితిని జిల్లా కలెక్టర్ శ్రీమతి పి. ప్రశాంతి పరిశీలించారు.ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి మాట్లాడుతూ , భూసారం, పంట విస్తీర్ణం వంటి అంశాలను దృష్టిలో ఉంచుకొని దశల వారీగా ఎరువులను వినియోగించు కోవాలని రైతులకు సూచించారు. ఎరువులు ఎక్కువగా వేసినంత మాత్రాన దిగుబడి పెరగదని, బదులుగా నష్టం ఎక్కువ అవుతుందని అన్నారు. అవసరానికి మించి ఎరువులు వాడకూడదని హెచ్చరించారు.అన్నదేవరపేట ప్యాక్ సొసైటీలో ఈ సీజన్లో 65 మెట్రిక్ టన్నుల యూరియా వినియోగం జరిగిందని, ఇది గత సీజన్ కంటే ఎక్కువ అని కలెక్టర్ వివరించారు. రాగోలపల్లి ప్యాక్ సొసైటీలో మాత్రం గత సీజన్, ప్రస్తుత సీజన్ వినియోగం దాదాపు ఒకే స్థాయిలో ఉండి సంతృప్తికరంగా ఉందని తెలిపారు. ప్రభుత్వం పంటలకు సరిపడే విధంగా ఎరువులు కేటాయించి సమయానికి సరఫరా చేస్తోందని, యూరియా సరఫరా విషయంలో ఎటువంటి ఇబ్బంది లేదని రైతులు ఆందోళన చెందవద్దని కలెక్టర్ స్పష్టం చేశారు. యూరియా సరఫరా వల్ల ప్రభుత్వంపై ఆర్థిక భారం ఉన్నప్పటికీ, వ్యవసాయానికి ప్రాధాన్యతనిస్తూ రైతులకు అవసరమైన ఎరువులు అందిస్తున్నామని వివరించారు. పంట సాగు కు అనుగుణంగా దశల వారీగా ఎరువులు సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్. మాధవరావు, జిల్లా సహకార అధికారి ఎం. వెంకటరమణ, ఇతర అధికారులు, సిబ్బంది, ప్యాక్ సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

## విశాలాక్షి నగర్ లో వినాయక చవితి సందర్భంగా అన్న సమారాధన

ప్రజా భూమి గండేపల్లి.

శ్రీ విశాలాక్షి నగర్ నందు శ్రీ బాల గణపతి తృతీయ వార్షిక నవరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు.ప్రతీ రోజు ఉ 8–00 లకు, సాయంత్రం 7–00 గంటలకు బాల గణపతి (వినాయక) మందిరం లో వేదోక్త మంత్రాల తో అష్టోత్తరపూజలు అభిషేకాలు చేసి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించారు. భక్తులకు శ్రీ శారదా రామకృష్ణ సేవా సమితి తరుపున తోటకూర హేమ మణి వర్షిత సౌజన్యం తో శ్రీ మాలిక ఆధ్యాత్మిక పుస్తకాలు పంపిణీ చేశారు. చవితి ఉత్సవాలలో భాగంగా గురువారం మధ్యాహ్నం అన్న సమారాధన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు పి. గంగాధర్, దేసిన ఉదయభాస్కర్, నలమాటి శ్రీను,



స్వామి,లైన్ ఇన్స్పెక్టర్ గోపాలం,జి. శ్రీనివాస్, ఉపాధ్యాయులు ఇబ్రహీం, సన్నీ,గోలి విజయ్ కుమార్, తోటకూర గంగాధర్, ఆనంద్,పి సత్తిబాబు తదితరులు కుటుంబ సభ్యులతోసహా కార్యక్రమం లో పాల్గొన్నారు.

## పి ఎమ్ విశ్వకర్మ పథకం ద్వారా మైనారిటీ వర్గాలకు ఋణ సదుపాయం

### కార్యనిర్వాహక సంచాలకులు ఎం. సునీల్ కుమార్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



మైనారిటీ వర్గాలకు చెందిన చేతివృత్తిదారుల ఆర్థికాభివృద్ధి, జీవన ప్రమాణాల మెరుగుదలకు కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం ను ప్రవేశపెట్టిందనీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఇంచార్జి కార్యనిర్వాహక సంచాలకులు ఎం. సునీల్ కుమార్ గురువారం ఒక ప్రకటన లో తెలియ చేశారు.పి.ఎమ్. విశ్వకర్మ పథకం క్రింద ముస్లిం, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధులు, జైనులు, పార్శికులు వంటి మైనారిటీ వర్గాలకు చెందిన అభ్యర్థుల నుండి ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామన్నారు. వడ్రంగి, స్వర్ణకారులు, శిల్పులు, కుమ్మరులు, బుట్టలు/చాపలు తయారు చేసే వారు, చీపుర్లు తయారీదారులు, దోబీలు, టైలర్లు, చేపల వలలు తయారు చేసే వారు, చెప్పులు కుట్టివారు, తాపీ కార్మికులు, క్షవరులు, బొమ్మల తయారీదారులు, పూల దండల తయారీదారులు, పడవలు, తాళాలు తయారీదారులు మొదలైన 18 రకాల అర్హత కలిగిన వృత్తిదారులు దరఖాస్తు చేసుకోవాలని తెలియ చేశారు. అర్హత విషయంలో వయస్సు 18 ఏళ్లు నిండడం, కుటుంబంలో ఒకరికి మాత్రమే అర్హత , కేంద్ర/రాష్ట్ర ప్రభుత్వ రుణాలు ముందుగా ఎటువంటి రుణాలు పొందకపోవడం, ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబ సభ్యులు అర్హులు కారనీ తెలియ చేశారు.దరఖాస్తు చేసుకోవడానికి ఆధార్ కార్డు, రేషన్ కార్డు, కుల ధృవీకరణ పత్రం, బ్యాంక్ పాస్బుక్ అందచేయాలని తెలియ చేశారు.అర్హత గల వారు తమ ధృవపత్రాలతో మీ సేవా /CSCకేంద్రాల ద్వారా www.pmvishwakarma.gov.in వెబ్సైట్లో దరఖాస్తు చేసుకోవచ్చుననీ పేర్కొన్నారు. మరింత సమాచారం కోసం 0884–2351483 నెంబర్ కార్యాలయ పని దినాలలో సంప్రదించాలని కోరారు.

## మంత్రి సుభాష్ తండ్రి వాటర్ ట్యాంక్ మరమ్మతులు పనులు శ్రీకారం

### సత్యం చేతులు మీదుగా స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ





ప్రజాభూమి,కాజులూరు.

కాకినాడ జిల్లా కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో రూ.5 లక్షల రూపాయలతో రక్షిత మంచినీరు పథకం (వాటర్ ట్యాంక్) మరమ్మత్తు పనులను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ తండ్రి సత్యం కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఆర్యవటం గ్రామంలో ప్రస్తుతం త్రాగునీరు సరఫరా చేస్తున్న వాటర్ ట్యాంక్ శిథిలావస్థకు చేరుకుంది. 40 వేల లీటర్ల సామర్థ్యం గల ఈ వాటర్ ట్యాంక్ ను మరమ్మతులు చేసే నిమిత్తము మండల పరిషత్ నిధులు నుంచి రూ.5 లక్షలు కేటాయించారు. గురువారం సాయంత్రం కాజులూరు మండల ప్రజా పరిషత్ అధికారి జె. రాంబాబు, వీఆర్వో, కూటమి పార్టీ నాయకులు కోట తాతబ్బాయి, పెంకె అప్పారావు, చందాల ఆదినారాయణ, కుడిపూడి దొరబాబు, హనుమంతు చౌదరి, చుండ్రు వీర్రాజు చౌదరి తదితరుల సమక్షంలో వాసంశెట్టి సత్యం మరమ్మత్తు పనులు ప్రారంభించారు. అనంతరం గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## భీమేశ్వరాలయంలో ఎపిపి ఎస్సి సభ్యుని కుటుంబం పూజలు

ప్రజా భూమి సామర్లకోట,

పంచారామ క్షేత్రం అయిన సామర్లకోట శ్రీ కుమార రామ భీమేశ్వరాలయంలో గురువారం ఎపిపిఎస్సి (ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్) మెంబర్ డా. జివి సుధాకర్ రెడ్డి కుటుంబం ప్రత్యేక పూజలు చేపట్టారు. కటుంబ సమేతంగా విచ్చేసినసుధాకర్ రెడ్డి కుటుంబానికి ఆలయ అధికారి బళ్ళ నీలకంఠం ఆధ్వర్యంలో ఆలయ పండితులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు ఆలయంలో భీమేశ్వర స్వామిని, బాలా త్రిపుర సుందరి అమ్మవారిని దర్శించుకున్నారు. అనంతరం నంది మండపంలో కుటుంబానికి ఆలయ అధికారి, ఆలయ పండితులు తీర్థప్రసాధములు, స్వామి వారి చిత్రపటం అందజేసి పండితాశీర్వచనాలు అందించారు. కార్యక్రమంలో దేవస్థానం అర్చకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at Y.S.R. and published at D.No.30-251, WARD NO.4, BUDDAYAPALLE VILLAGE, CHINNACHOWK editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI.NO:APTEL/25/A1220 CELL: 9502116677